నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
గురువారం ఆగస్టు 22,2024 www.navatelangana.com

వృద్ధులను ప్రతి ఒక్కరూ గౌరవించాలి

నవ తెలంగాణ -నకిరేకల్

వృద్ధులు సమాజానికి మార్గ నిర్దేశకులని వారిని గౌరవించాలని నకిరేకల్ మండల న్యాయ సేవా కమిటి చైర్మెన్, జూనియర్ సివిల్ జడ్జి షేక్ ఆరిఫ్ కోరారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో తాటికల్ లోని వృద్ధాశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో వృద్ధుల హక్కులను కాపాడాలని, వారి రక్షణ, సంక్షేమ చట్టాలపై అందరు అవగాహన పెంచుకోవాలని అన్నారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మంగా సైదులు, ప్రకాశ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

డిండిలో మాల మహానాడు ఆధ్వర్యంలో బంద్

నవతెలంగాణ-డిండి

భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టు వర్గీకరణ తీర్పుకు వ్యతిరేకంగా ఎస్సీ, ఎస్టీ సంఘాల పిలుపు మేరకు భారత్ బంద్ లో భాగంగా డిండి మండల మాల మహానాడు ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రైవేట్ విద్యాసంస్థలు బంద్ సంపూర్ణంగా పాటించాయి. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా భారత్ బంద్ కు మద్దతుగా మాల మహానాడు ఆధ్వర్యంలో డిండి మండల కేంద్రంలో బందు నిర్వహిస్తున్నట్లు అవుట మల్లేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు అవుట మల్లేష్, మాల మహానాడు మండల నాయకులు నూనె ప్రసన్న కుమార్, గోరేటి వెంకటేష్, నూనె మాధవ్, నూనె రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

లైవ్ స్టాక్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేసిన కలెక్టర్

- గుర్రంపోడు మండలంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం పరిశీలన

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్



నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం, కొప్పోలు గ్రామంలో పశు వైద్య ఉపకేంద్రం లైవ్ స్టాక్ అసిస్టెంట్ మట్టయ్య విధులకు సరిగా రావడం లేదని, అంతేకాక పశువులకు చికిత్స సైతం సరిగా అందించడం లేదని గ్రామస్తులు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ సందర్భంగా ఫిర్యాదుచేశారు. స్పందించిన్న కలెక్టర్ తక్షణమే లైవ్ స్టాక్ అసిస్టెంట్ మట్టయ్య ను విధుల నుండి సస్పెండ్ చేయాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. బుధవారం కలెక్టర్ గుర్రంపోడు మండలం కొప్పోలులో వివిధ ప్రభుత్వ సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కలెక్టర్ పశు వైద్య ఉప కేంద్రాన్ని తనిఖీ చేసి సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను,మందుల స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు.పశు వైద్య ఉప కేంద్రం దగ్గరికి వచ్చిన రైతులతో రుణమాఫీ పై మాట్లాడి రుణమాఫీ అయింది లేనిది వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి ఫీవర్ సర్వే ఎలా నడుస్తున్నదని ?ఎవరు నిర్వహిస్తున్నారని ? గ్రామంలో ఎంత మందికి జ్వరాలు వచ్చాయని అంగన్ వాడి టీచర్ ను అడగడమే కాకుండా, ఫీవర్ సర్వే రిపోర్ట్ ను సైతం పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లల నమోదు రిజిస్టర్, పిల్లలకు ఇస్తున్న పౌష్టికాహారం, వంట సామగ్రిని తనిఖీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ గ్రామంలో స్వచ్ఛదనం- పచ్చదనం కింద చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలను గ్రామమంతా తిరిగి పరిశీలించారు. అక్కడక్కడ మురుగు కాలువలలో ఇంకా పిచ్చి మొక్కలు ఉండడాన్ని గమనించి వాటిని తీసివేయాలని, కాలువలు శుభ్రంగా ఉంచాలని, రోడ్లపై ఎలాంటి చెత్త, చెదారం ఉండరాదని, ఎంపీడీవో మంజులను ఆదేశించారు. ఇదే విషయం జిల్లా పంచాయతీ అధికారి మురళితో ఫోన్లో మాట్లాడి అన్ని గ్రామాలలో ఎలాంటి చెత్తా,చెదారం ఉండకుండా చూసుకోవాలని, ప్రత్యేకించి పిచ్చి మొక్కలు తొలగించాలని ఆదేశించారు. రహదారులతో సహా మురుగు కాలువలన్ని శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి హాజరు రిజిస్టరు, మందుల స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. వంటగదిని, మధ్యాహ్న భోజనం, వంట సామాగ్రి,బియ్యాన్ని తనిఖీ చేశారు. పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ కింద చేపట్టిన పనులను తనిఖీ చేశారు. వంటగదిని, భోజనాన్ని తనిఖీ చేసి వంట వారితో, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయునితో మాట్లాడారు. బియ్యం ఎలా ఉన్నాయని భోజనం ఎలా వండుతున్నారని అడిగి తెలుసుకున్నారు.

మహిళా రక్షణలో షి టీమ్ బృందాలు

- వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు
- మహిళలు నేరుగా పోలీసులను సంప్రదించవచ్చు
- ఎస్పీ శరత్ చంద్ర పవర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



మహిళల రక్షణ కోసం షీటీంలు పనిచేస్తున్నాయని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ పేర్కొన్నారు. మహిళలు ఆకతాయిల వేధింపులకు గురైనట్లు అయితే షీ టీమ్ నెంబర్ 8712670235 లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా షి టీమ్ బృందాలు మహిళా రక్షణలో ముందుంటూ ఎలాంటి ఆపద వచ్చిన వెంటనే స్పందిస్తూ ఆకతాయిల ఆట కట్టిస్తున్నారని అన్నారు.మహిళలు, విద్యార్థునుల రక్షణ విషయంలో పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపడుతుందన్నారు. షిటీమ్స్ ఆధ్వర్యంలో జన సమూహాలు ఎక్కువగా ఉండే ప్రాంతాలతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కళాశాలలు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్ వద్ద నిఘా ఉంచుతూ కళాశాలల్లో, పాఠశాలలో విద్యార్థినులు,మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదన్నారు. మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.బాలికల పై ఎవరైనా అఘాయిత్యాలు చేస్తే ఫోక్సో యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.. జిల్లా పరిధిలో జులై నెలలో మొత్తం 14 ఫిర్యాదులు, 43 అవగాహన కార్యక్రమాలు, 18 కౌన్సిలింగ్ లు, 91 హాట్స్పాట్‌ల విసిటింగ్ చేసినట్టు వివరించారు.

డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ను వెంటనే ఆమోదించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం
- రెండో రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్ష

నవతెలంగాణ-చండూరు



చామ పీడిత, ఫ్లోరైడ్ ప్రాంతాలైన దేవరకొండ మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించే వరకు మా పోరాటం కొనసాగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. గట్టుప్పల మండల కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఫ్లోరి సమస్య డిపిఆర్ ఆమోదించే వరకు ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 2016లో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులలో, 30 టీఎంసీల నీరు జిల్లాలోని సింగరాజుపల్లి గొట్టిముక్కుల చింతపల్లి లక్ష్మణాపురం శివన్న గూడెం రిజర్వాయర్లు నింపి సాగునీరు అందించడం ద్వారా ఈ మునుగోడు దేవరకొండ ప్రాంతాలను వ్యవసాయ రంగానికి నీరు అందించి అభివృద్ధి చేయాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ రిజర్వాయర్లకు సంబంధించిన పనులు కొంతమేరకు జరిగిన కీలకమైన డి పి ఆర్ ను ఆమోదించకపోవడం అట్లాగే సుమారు 27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయకపోవడం ద్వారా ఆ ప్రభుత్వం తీవ్రమైన తప్పిదానికి పాల్పడిందని విమర్శించారు. డిండి ఎత్తిపోతల పథకానికి డిపిఆర్ ఆమోదింపజేసి అధిక నిధులు కేటాయించి ప్రాజెక్టు పూర్తయ్యే వరకు సిపిఎం దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. రిలే నిరాహార దీక్షకు తెరట్పల్లి మాజీ సర్పంచ్ మలిగే శ్రీశైలం ప్రకటించారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చాపల మారయ్య, బొట్టు శివకుమార్,అచ్చిన శ్రీనివాసులు, టేకుమట్లకృష్ణ, పెదగాని నరసింహ, గుంటోజు విశ్వనాథం, పసుపుల చెన్నయ్య, కట్ల కృష్ణయ్య, గిరి బిక్షం, జోగు మల్లయ్య, బండ మల్ల య్య, తదితరులు పాల్గొన్నారు.

సర్వే టీంలను పరిశీలించిన అదనపు జిల్లా కలెక్టర్ శ్రీనివాస్



నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

ప్రభుత్వం రాష్ట్రస్థాయి రెవిన్యూ భూ సమస్యలపై పైలెట్ ప్రాజెక్టుగా తిరుమలగిరి సాగర్ మండలాన్ని ఎంపికచేసిన విషయం తెలిసిందే.దీనిలో భాగంగా 15 రోజుల నుంచి మండలంలోని ఐదు టీములతో భూ సర్వేలు నిర్వహిస్తున్నారు. బుధవారం తిమ్మాయిపాలెం గ్రామ శివారులో సర్వే నెంబర్ 70లో సర్వే చేస్తున్న టీంను అదనపు జిల్లా కలెక్టర్ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యధిక సర్వేయర్లలను పెంచి,ఎంజా య్మెంట్ సర్వేను త్వరగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా పట్టా సర్వేలో ఉన్న సమస్యలను కూడా రికార్డ్ పరంగా ,ధరణి ప్రకారంగా ఉన్నవారిని చూసి పరిష్కారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే ఏడి శ్రీను వాస్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్, రైతులు బుజ్జి రామారావు, సోమ, సీతా, దత్త, రాంబాబు, లక్ష్మా, సేవా, రాజశేఖర్, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

రూ. 2 లక్షల రుణమాఫీ కోసం పోరాటం

- నకిరేకల్ లో నేడు ధర్నా
- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

నవతెలంగాణ-నకిరేకల్



ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ అయ్యేవరకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉండి పోరాడుతుందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఈ నెల 22న నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు రుణమాఫీ కానీ రైతులతో కలిసి ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి ఫలితంగా లక్షలాదిమంది రైతులు ప్రతిరోజు ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరిగే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ ప్రయోజనం పొందకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆందోళన బాట పట్టారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు లక్షల వరకు రుణమాఫీ అయిందని చెబుతుంటే ఇంకా పూర్తికాలేదని మంత్రులు పేర్కొంటున్నారని తెలిపారు. అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీ కోసం రూ.40 వేల కోట్లు అవసరమని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, ఆ తర్వాత రూ.31 వేలకోట్లకే మంత్రివర్గ సమావేశం అనుమతి ఇచ్చిందని తెలిపారు. బడ్జెట్ లో రూ.26 వేల కోట్లలో నుంచి కేవలం 18 వేల కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం రైతులను నిలువునా ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ పదేళ్ల పాలనలో రైతన్నలు సంతోషంగా ఉన్నారని, 24 గంటల కరెంటు, రైతుబంధు ఇచ్చారన్నారు.ఈ సీజన్ లో రైతుభరోసా ఇంకా ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయాలని, చేతకాకపోతే రాజీనామా చేసి గన్ పార్క్ దగ్గర ముక్కు నేలకు రాయాలని, పౌరుషం ఉంటే ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, నాయకులు సోమ యాదగిరి, పెండెం సదానందం, బోయిల కిషోర్, చేవుగోని శంకర్, పల్లె విజయ్ పాల్గొన్నారు.

యమ డేంజర్ రోడ్డు

- కంపచెట్లతో కమ్ముకుపోయిన భీమవరం సూర్యాపేట రోడ్డు
- ప్రమాదాల బారిన పడుతున్న ప్రయాణికులు
- చోద్యం చూస్తున్న అధికారులు

నవతెలంగాణ-వేములపల్లి

పాలకులు, అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం సామాన్య ప్రజల పాలిట శాపంగా మారింది. పనుల్లో కాంట్రాక్టర్ల జాప్యం, పర్యవేక్షణలో అధికారుల లోపం వల్ల రహదారులు అస్తవ్యస్తంగా మారాయి. వివరాల్లోకి వెళితే దశాబ్ద కాలం కావస్తున్న భీమవరం సూర్యాపేట రహదారి పనులు అసంపూర్తిగానే మిగిలాయి. రహదారిపై తరచూ మరమ్మత్తులు లేక, కంపచెట్లు తొలగించకపోవడం వల్ల రహదారి రూపురేఖలే కోల్పోయాయి. మిర్యాలగూడ నుండి భీమవరం సూర్యాపేట మీదుగా పలు జిల్లాలకు దగ్గరి దారి కావడంతో వాహనాల రద్దీ పెరిగింది. ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారస్తులు ఈ రహదారి గుండా నిత్యం ప్రయాణించడంతో రద్దీ పెరిగింది. ఆర్ అండ్ బి అధికారులు రహదారి విస్తరణ పనులు, కల్వర్టుల నిర్మాణాలు చేయడంలో జాప్యం చేస్తున్నారు. దీనికి తోడు రహదారి వెంట శెట్టిపాలెం నుండి సూర్యాపేట వరకు కంపచెట్లతో ఇరువైపులా మూసుకొని పోవడంతో రహదారి కనిపించట్లేదు. రెండు వాహనాలు వచ్చినట్లయితే వెళ్లడానికి ఇబ్బంది పడవలసి వస్తుంది. ఇటీవల ఎంతోమంది రహదారి అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రాణాలు కోల్పోయారు. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారని అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట నుండి మిర్యాలగూడెం బైక్ పై వెళ్తున్న ఒక పోలీస్ ఉద్యోగి బుధవారం లారీ ఢీకొనడంతో ఘోర ప్రమాదానికి గురైనారు. నిత్యం రహదారిపై ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు అసంపూర్తిగా ఉన్న పనులను, కల్వర్టులను పూర్తి చేసి, రోడ్డును ఆక్రమించిన చెట్లను తొలగించి మరమ్మతులు నిర్వహించాలని సమీప గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



రోడ్డు రెండువైపులా కంపచెట్లతో మూసుకొని ప్రమాదకరంగా ఉంది

రవి, కామేపల్లిగూడెం, వేములపల్లి మండలం

భీమవరం సూర్యాపేట రోడ్డు ప్రమాదకరంగా మారింది. రోడ్డును కమ్మేసిన కంప చెట్లు, ఏర్పడిన గుంతలతో రోడ్డు మీద ప్రయాణించాలంటే భయమేస్తుంది. అధికారులు వెంటనే కంపచెట్లు తొలగించి ప్యాచ్ వర్కు చేయాలి. ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలి.

ఆన్‌లైన్ బుక్ చేసుకొని ఇసుక తీసుకోవాలి

- కలెక్టర్ నారాయణరెడ్డి
- లైసెన్స్ తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్



ఇసుక అవసరమైన వారు ఇసుక ట్యాక్స్‌లో మాత్రమే ఆలైన్‌లో బుక్ చేసుకొని తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు. బుధవారం అయన నల్గొండ నుండి గుర్రంపోడు వెళ్తున్న సందర్భంలో మావిళ్లగూడెం, పర్వతగిరి గ్రామాల మధ్య ఇసుక ట్రాక్టర్లు వెళ్తుండగా గమనించి వాటిని ఆపి ఇసుక అనుమతులు,లైసెన్సు తదితర వివరాలను తనిఖీ చేశారు. రశీదులు ,ఆన్‌లైన్ బుకింగ్ అన్నింటిని తనిఖీ చేసి శాండ్ ట్యాక్స్ ద్వారానే ఇసుక బుక్ చేసుకుని తీసుకు వెళుతున్నారని గమనించిన కలెక్టర్ అనంతరం మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక అవసరం ఉన్నవారు తప్పనిసరిగా బుక్ చేసుకుని మాత్రమే తీసుకెళ్లాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశాల అభ్యున్నతే నా లక్ష్యం

నవతెలంగాణ-మిర్యాలగూడ





ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలన్న ప్రభుత్వ సంకల్పంలో భాగంగా 'నేను నా మిర్యాలగూడ'లో ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి పాటుపడతానని స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక బకల్ వాడి పాఠశాలలో ఎస్‌డిఎఫ్ నిధుల నుంచి నిర్మించిన టాయిలెట్స్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద పిల్లల బడులను బాగు చేయడం ద్వారా వాళ్ల భవిష్యత్తును మెరుగుపరచడానికి కృషి చేస్తుందన్నారు, ప్రతి పాఠశాలలో కనీస వసతులు టాయిలెట్స్ మంచినీరు పరిసరాల నా వంతు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా ఆగస్టు 15 ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అత్యున్నతమైన డాన్స్,ఎన్సీసీ పరేడ్లో క్రమశిక్షణతో ప్రదర్శనమిచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కస్తూరి ప్రభాకర్ మాధవి కర్నాటి శ్రీనివాస్ దయాకర్‌రెడ్డి రాజు నల్ల మేకల వెంకయ్య నీలియ అజ్మత్ ఖాన్ , శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

యాసిడ్ త్రాగి వ్యక్తి ఆత్మహత్య

డిండి : బాత్రూంలో ఉన్న యాసిడ్ త్రాగి వ్యక్తి మరణించిన సంఘటన డిండి మండలం ప్రతాప్‌నగర్ గ్రామంలో బుధవారం జరిగింది. డిండి ఎస్సై బి.రాజు తెలిపిన వివరాల ప్రకారం డిండి మండలంలోని ప్రతాప్ నగర్ గ్రామంలో తెలకపల్లి హరికృష్ణ తండ్రి రాములు (26) అనే వ్యక్తి తన తల్లి ఇద్దరు ఆ ఊరులో జీవిస్తున్నారు. హరికృష్ణ లారీ నడుపుకుంటు జీవిస్తున్నాడు. గత కొద్ది రోజులుగా హరికృష్ణ తాగుడుకు బాగా బానిసై తన తల్లిని డబ్బుల కోసం వేధిస్తుండేవాడు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు ఇంట్లో ఎవరు లేని సమయంలో క్షణికావేశంలో బాత్రూంలో ఉన్న యాసిడ్‌ను త్రాగటంతో వెంటనే అతన్ని దేవరకొండ ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించగా అక్కడ మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తీసుకెళ్లవలసిందిగా సూచించారు. హైదరాబాదులోని వెల్నెస్ హాస్పిటల్‌కి తరలించగా చికిత్స నిర్వహిస్తుండగా బుధవారం తెల్లవారు జామున 3.10 నిమిషాల సమయంలో చనిపోవడం జరిగినట్లు ఎస్సై తెలిపారు. మృతుని మామ పులి తిరుపతయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మహిళా సమాఖ్య సమావేశం

- గంజాయి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ర్యాలీ
- మహిళా సంఘాలు అన్ని రంగాల్లో ముందుండాలి

నవతెలంగాణ-శాలిగౌరారం

మహిళా సంఘాలు అన్ని రంగాల్లో ముందుండాలి అని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వై శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం శాలిగౌరారం మండల మహిళా సమాఖ్య సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై అయన మాట్లాడుతూ మహిళా సంఘాలు, చిన్న సంఘాలు, గ్రామ సంఘాలు ప్రతి నెల నిర్దేశించిన తేదీలలో తప్పనిసరిగా సమావేశాలు నిర్వహించలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు. బ్యాంకు లింకేజి, స్త్రీనిధి లోన్ల విషయంలో అప్రమత్తంగా ఉంటూ ఎన్‌పిఎ లేకుండా రెగ్యులర్ రికవరీ ఉండే విదంగా చూడాలని తెలిపారు. యువతను పట్టి పీడిస్తున్న గంజాయి, డ్రగ్స్ లాంటి వాటికి వ్యతిరేకంగా గ్రామ మండల స్థాయిలలో మహిళలను చైతన్యవంతం చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతిలక్ష్మి, డిపిఎం డి మోహన్ రెడ్డి, పి ఆర్ ఏ ఈ సంపత్, ఏపీఎం జానకి,శ్రీ నిధి విజయ శాంతి, సీసీ లు జి. బాలు, ఎన్ చంద్రయ్య, ఈ శంకరయ్య , టి.సైదులు, మండల సమాఖ్య ఓబీ , ఈసీ లు అన్ని గ్రామాల వివోఏలు తదితరులు హాజరయ్యారు.

శాలిగౌరారం నూతన తహసీల్దార్‌గా పి యాదగిరి

నవతెలంగాణ-శాలిగౌరారం

శాలిగౌరారం మండల నూతన తహసీల్దార్‌గా పి యాదగిరి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు తిరుమలగిరిసాగర్ మండల తహసీల్దార్‌గా పనిచేసి బదిలీ పై శాలిగౌరారం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పనులు తొందరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు.

వ్యక్తి మృతి

నవతెలంగాణ - చండూరు

మద్యానికి బానిసై తాను మానేసింగా బాధపడుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం మున్సిపల్ కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన చేనేత కార్మికుడు పులిపాటి అంజయ్య (67) మగ్గాలు తగ్గిపోవడంతో చిన్న చిన్న కూలి పనులకు వెళ్లేవాడు మగ్గాలు పని లేకపోవడంతో మద్యానికి బానిసై మనస్థాపన గురై తన ఇంట్లో ఊరి వేసుకొని బల్వర్మాణానికి గురయ్యాడు. మృత్యునికి భార్య పులిపాటి లక్ష్మమ్మ ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య పేరు మేరకు కేసు నమోదు చేసుకొని ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసినట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.

మూసీ ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

నవతెలంగాణ-కేతపల్లి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండవ పెద్ద ప్రాజెక్టైన మూసి రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండడం తో బుధవారం ప్రాజెక్టు గేట్లు ఎత్తి అధికారులు దిగువకు నీటిని విడుదల చేశారు. మూసి ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు వచ్చి చేరడంతో ప్రాజెక్టు 2 ,7 ,8 క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు 2319 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టులోకి 3755 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుందని డ్యాం ఇంజనీర్లు తెలిపారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 645 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 643.50 అడుగుల వద్ద స్థిరంగా ఉంది. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 4.46 టీఎంసీలు కాగా 4.06 టీఎంసీల నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టు కుడికాలు ద్వారా 168 క్యూసెక్కులు, ఎడమ కాలవ ద్వారా 216 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మూసి గేట్ల ద్వారా నీటిని విడుదల చేయడంతో దిగువ మూసిలోకి భారీగా వద్దనీరు ప్రవహిస్తుంది. దిగువ మూసి పరివాహ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు చెప్పారు.ఈ కార్యక్రమంలో డి ఈ ఈ ఎం చంద్రశేఖర్ ఏఈ లు ఉదయ్ కుమార్ మమత లు ఉన్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండడటంతో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని ప్రాజెక్టు నీటిపారుదల శాఖ అధికారులు చెప్పారు.

డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ వెంటనే ఆమోదించాలి

నవతెలంగాణ-మర్రిగూడ

డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ వెంటనే ఆమోదించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ఆ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దామెర లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.నల్లగొండ జిల్లాలోని ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలైన దేవరకొండ,మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించాలని సాగునీరు అందించే వరకు పోరాటాలు, ఆందోళనలు కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు, మండల కమిటీ సభ్యులు మైల సత్తయ్య, పెట్టల రమేష్, నీలకంఠం యాదయ్య, ఊరు పక్క కృష్ణ పాల్గొన్నారు.

మురుగు కాలువల్లో పూడిక తీయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని ప్రధాన మురుగు కాలువల్లో పూడిక తీత పనులు వెంటనే చేపట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సీతారాంపురంలో మురుగు కాలువను ఆయన సీనియర్ జర్నలిస్ట్ ఆయూబ్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రధానంగా రెండు మురుగు కాలువలు ఉన్నాయని వాటిలో చెత్త, చెదారం, కంప చెట్లు, వ్యర్థలతో నిండి ఉన్నాయని తెలిపారు. గత ఏడాదిగా పూడిక తీయకపోవడంతో పారిశుధ్యం లోపించి దోమలు, ఈగలు పందులు వ్యాప్తి చెంది విషజ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. పూడిక తీత పనులకు 50 రోజుల కిందట కౌన్సిల్ తీర్మానం చేసిన ఇప్పటి వరకు టెండర్లు పిలువకపోవడంతో పనులు నిలిచిపోయన్నారు. ప్రస్తుత వర్ష కాలంలో వర్షాలు పడుతున్నాయని సీజనల్ వ్యాధులు బారిన పడి ప్రజలు మంచనా పడుతున్నారన్నారు. దీనికి తోడు పందులు, విధి కుక్కలు పెరిగిపోయన్నారు. చిన్నారులు, వృద్ధులు బయటకు రావాలంటేనే భయపడుతున్నారని చెప్పారు. వెంటనే కౌన్సిల్ సమావేశం నిర్వహించి పూడిక తీత పనులు కోసం టెండర్లు వెంటనే పిలిచి పనులు చేపట్టాలన్నారు. వెంకటేశ్వర థియేటర్ వద్ద నీళ్ల రోడ్ల పైకి రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భవాండ్ల పాండు, రవి నాయక్, నాయకులు గుంటోజు వీరాచారి, విష్ణు,సైదులు, రఫీ, బాబా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
గురువారం ఆగస్టు 22, 2024 www.navatelangana.com

విద్యార్థులకు డైరీలు పంపిణీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

పాఠశాల విద్యార్థులను వ్యక్తిగతంగా అభివృద్ధి చేసే ఉద్దేశ్యంతో రూపొందించబడ్డ డైరీలను ఫిలడెల్ఫియా తెలంగాణ అసోసియేషన్, డ్రీమ్ ఫోర్స్ ఫౌండేషన్, వందేమాతరం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి కార్యాలయం నుండి సెక్టోరియల్ అధికారి కందిబండ శ్రావణ్ మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కొన్ని పాఠశాలలో మాత్రమే ఈ డైరీలు పంపిణీ చేయడం జరిగిందని, ఈ డైరీలు పాఠశాలకి రావడంలో ప్రధానోపాధ్యాయులు నకిరేకంటి రవికుమార్ మరియు పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు మారం పవిత్రలు ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు క్రిష్ణప్రసాద్, రాములు, క్రిష్ణ, మనోహర్, వెంకటేశ్వర్లు, సంధ్యారాణి, పద్మ, విజయ, రాజేశ్వరి, నాగమణి, శ్రీధర్, భిక్షం, మహబూబ్ అలీ, రవి, తదితరులు పాల్గొన్నారు.

మూసీ పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎస్ఐ పెరిక రవీందర్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ పెరిక రవీందర్ అన్నారు. ఎగువ నుంచి భారీగా వరద నీరు వచ్చి మూసి ప్రాజెక్టులో చేరడంతో నదిలో నీటి మట్టం పెరగడంతో అధికారులు బుధవారం గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారని తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతాలైన అనాజిపురం, అనంతారం, దోసపహాడ్ నాగులపహాడ్ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మానవులు, పశువులు వాగులోకి దిగవద్దని హెచ్చరించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు, ప్రతినిధులు గ్రామస్తులను అప్రమత్తం చేయాలని ఆయన కోరారు.

నాణ్యత నగుబాటు

- నాసిరకంగా అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు చేసిన పనులకు పర్యవేక్షణ లేక నీళ్లు కొడుతున్న స్కూల్ అటెండర్, స్కావేంజర్‌లు
- పనులు ఏలా చేస్తున్నారని అడిగితే నా ఇష్టం వచ్చినట్లు చేస్తా మీకు ఎందుకని మాట్లాడుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు

నవతెలంగాణ-చివ్వెంల





లక్షలాది రూపాయల ప్రభుత్వ నిధులతో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులు నాసిరకంగా జరుగుతున్నాయి. చేసిన పనులకు నీళ్లు కొట్టకపోవడంతో స్కూల్ అటెండర్ లు, స్కావేంజర్ లు నీళ్లు కొడుతున్నారు. ఎందుకు మీరు చేస్తున్నారని అడిగితే చూడలేక పోతున్నామని అందుకే నీళ్లు కొట్టామని చెప్పడం విశేషం. విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ కొరవ డిన కారణంగా చివ్వేంల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చేపడుతున్న పనులు నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారాయి. మండల పరిధిలోని చందుపట్ల, తుల్జరావుపేట ఉన్నత పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మరుగుదొడ్లు, నీటి కుళాయిలు, సంప్, ఇతర పనుల రిపేర్ లకు 1 లక్ష 50 వేలు, జాతీయ రహదారి పక్కన పాఠశాల ఉన్నందున మోడల్ స్కూల్ కింద ప్రభుత్వం రూ. 4 లక్షల 50 వేలు మంజూరు చేసింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెటీరియల్‌ను ఉపయోగించడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మరోపక్క మొదట పనులే చేయలేక పోతున్న కమిటీ సభ్యులు మోడల్ స్కూల్ కింద వచ్చిన పనులు ఎలా చేస్తారని.. అసలు నాణ్యతతో కూడిన చేస్తారో లేదో తెలియక గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

ఇష్టానుసారంగా పనుల నిర్మాణం

పాఠశాలల్లో ఉన్న పాత గోడలకు నల్లాలు బిగించడం చేస్తున్నారు. శిథిలావస్థకు చేరిన మరుగుదొడ్లను సిమెంట్ తో అటు ఇటు పూసి చేతులు దులుపుకున్నారు. అవి ఎప్పుడు కూలుతాయోనని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. అవి ఎప్పుడు కూలిపోతుందో అన్నట్లుగా ఉంది. ప్రస్తుతం దానిపైన కొత్తగా సిమెంట్ తో పూతలు పూస్తున్నారు. ఉన్న దానిని పటిష్టంగా చేసి ఆపైన నాసిరకమైన రేకులు వేసి చేతులు దులుపుకున్నారు. ఇక్కడ ఏ రోజుకు ఆరోజు అన్నట్లుగా భవిష్యత్ భద్రాన్ని పాటించక పోవడం అధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనంగా తెలుస్తుంది. ఇంకో పక్క ఆపైన నిర్మించే పనులు పటిష్టంగా నిర్మిస్తున్నారా అంటే అదీ జరగడం లేదని తెలుస్తుంది. నాసిరకం మెటీరియల్‌ను, డస్ట్‌ను, ఐరన్‌ను ఉపయోగిస్తున్నట్లు తెలుస్తుంది. నిర్మాణం జరుగుత్ను పనుల సమయంలో అధికారుల పర్యవేక్షణే లేకుండా పోయింది. దీంతో గుత్తేదారులు ఇష్టాను సారంగా నిర్మిస్తున్నారు. సరైన కాంక్రీట్ వాడకపోవడంతో తెల్లగా బూడిద బయటి పడిపోతుంది. దానిని కప్పిపుచ్చేందుకు ఆ వెను వెంటనే పైపై మెరుగులు పూస్తున్నారు. ప్రాథమికంగా సిమెంట్ ఇసుక కలిపి వేసిన తర్వాత సన్నమాలు చేసి రెండు రోజులపాటు బాగా క్యూరింగ్ చేయాల్సి ఉంది. అయితే ఆ పద్ధతిని ఎక్కడా పాటించడంలేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిర్మాణ పనులను పరిశీలించి నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పనుల పర్యవేక్షణ చేస్తున్నాము
ఆర్ ఎండ్ బీ ఏఈ యుగేందర్

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి నిధులు మంజూరయ్యాయి. పనులను ప్రతిరోజూ పర్యవేక్షణ చేస్తున్నాము. కాంట్రాక్టర్ పనులు వేగంగా చేయడం లేదు. వారితో మాట్లాడి పనులు తొందరగా అయ్యేలా చూస్తాము. మండల వ్యాప్తంగా పనులు మంజూరైన చోట వేగంగా పూర్తయ్యేలా చూస్తాం.



సంక్షేమ పథకాలను సక్రమంగా ప్రజలకు అందజేయడమే లక్ష్యం

- పుట్టిన గడ్డ కోసం తన శక్తివంచన లేకుండా కృషి చేస్తా- నల్లు ఇంద్రసేనారెడ్డి త్రిపుర గవర్నర్

నవతెలంగాణ-తుంగతుర్తి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సక్రమంగా త్రిపుర రాష్ట్ర ప్రజలందరికీ అందజేయడమే తన కర్తవ్యం అని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు.బుధవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు.గతంలో గవర్నర్ అంటే రబ్బర్ స్టాంపు అనే భావన ఉండేదని మోడీ ప్రభుత్వం వచ్చాక పూర్తిగా మారిందని అన్నారు.మంత్రిమండలి పరిశీలించిన ఫైలు పై సంతకం పెట్టడం కాదు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి మధ్యలో ప్రజలను అనుసంధానం చేసేటటువంటి కార్యక్రమాలన్నీ కూడా అమలు జరుగుతున్నాయా లేదా చూసేటటువంటి బాధ్యత గవర్నర్ మీద ఉంటుందన్నారు.అలా గవర్నర్లు యాక్టివ్‌గా ఉండాలని ప్రధాని మోడీ చెప్పడం జరిగిందని అన్నారు. ఉత్తర భారత దేశంలో ఉన్నటువంటి ఎనిమిది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. కేంద్రానికి రాష్ట్రానికి అనుసంధాన కర్తగా గవర్నర్ బాధ్యత ఉంటుందని తెలిపారు. త్రిపుర రాష్ట్రానికి మూడు వైపులా బంగ్లాదేశ్ ఉంటుందని 850 కిలోమీటర్ల సరిహద్దు కేవలం బంగ్లాదేశ్ తోనే ఉందని బార్డర్ లో ఎలాంటి గొడవలు జరగకుండా చూసుకుంటున్నానని అన్నారు. 65 నుంచి 70 శాతం వరకు ట్రైబల్ ఏరియా కలిగి 32% ట్రైబల్ జనాభా ఉందన్నారు. రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాలలోని ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనే విషయంపై రివ్యూ నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని అన్నారు. రాష్ట్రంలోని ప్రజలతో పిల్లలతో ఉద్యోగులతో ప్రతి ఒక్కరితో కలుస్తూ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.త్రిపుర రాష్ట్రం గ్రీనరీ ప్రదేశమని,ప్రశాంత రాష్ట్రమని అన్నారు.మలక్పేట్ నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేశానని అన్నారు. ఈ ప్రాంత వాసిగా నాకు త్రిపుర గవర్నర్గా అవకాశం రావడం నా అదృష్టం అని అన్నారు.నా మీద అభిమానంతో వచ్చి నన్ను సత్కరించిన మీ అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు.

అంతకుముందు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విద్యార్థి దశ నుండే బిజెపి భావజాలంతో వివిధ హోదాల్లో పనిచేసి నేడు త్రిపుర రాష్ట్రానికి గవర్నర్ కావడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ ప్రాంత వాసిగా ప్రాంతం అభివృద్ధి కోసం నిరుద్యోగుల యువతను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ద్వారా పరిశ్రమల ఏర్పాటు కోసం కృషి చేయాలని కోరారు. కేంద్రీయ విద్యాలయ స్థాపనకు కృషి చేయాలని కోరారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం వచ్చే ప్రతి అవకాశాన్ని మీ కర్తవ్యంగా భావించి తుంగతుర్తి నియోజకవర్గాన్ని ముందంజలో నడపాలని కోరారు.

అనంతరం గవర్నర్ సొంత గ్రామమైన గానుగబండలో సంగీత వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు.గ్రామం చేరగానే మొదట గ్రామదేవతకు టెంకాయ సమర్పించి గ్రామంలో మాజీ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ప్రసంగించారు.గ్రామ అభివృద్ధికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు భాగ్యరెడ్డి, జుట్టుకొండ సత్యనారాయణ, కడియం రామచంద్రయ్య, సంకినేని వరుణ్ రావు, సంకినేని రవీంద్రరావు, గాజుల మహేందర్ వివిధ మండలాల అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆకస్మిక పర్యటన



నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్నగర్ పట్టణ పరిధిలో కలెక్టర్ తేజస్ నందలాల్ ఆకస్మికంగా పర్యటించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోనూ పట్టణాల్లోనూ సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ఫాగింగ్ యాంటీ లార్వా స్ప్రే శానిటేషన్ చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ అన్నారు. మండల పరిధిలోని లింగగిరి పీహెచ్‌సీ హుజూర్నగర్ పట్టణ పరిధిలోని వంద పడకల ఆసుపత్రి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో వాతావరణంలో జరుగుతున్న పలు మార్పుల వల్ల సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయని కాబట్టి అధికారులు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లింగగిరి గ్రామ పీహెచ్‌సి పరిధిలో ఆశా కార్యకర్తలు చేపట్టిన డోర్ టు డోర్ ఫీవర్ సర్వేను ఏఎన్‌సి చెకప్ వివరాలను రిజిస్టర్ నందు పరిశీలించారు. తదుపరి గ్రామంలో క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా లార్వా గుర్తించిన వీరబాబు ఇంటిని సందర్శించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అనంతరం హుజూర్నగర్ వంద పడకల ఆసుపత్రిని సందర్శించి జ్వరంతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు ఎలిజా టెస్ట్ కొరకు రక్త నమూనాలను టీహబ్‌కు పంపించాలన్నారు. తదుపరి హుజూర్నగర్ పట్టణంలో పలు వీధులలో పర్యటించి మునిసిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం హుజూర్ నగర్ ఆర్డిఓ కార్యాలయంలో ఆర్ఓఎఫ్ఆర్ దరఖాస్తులపై ట్రైబల్ అటవీ రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు తదుపరి రామస్వామి గట్టు వద్ద నిర్మిస్తున్న ఇండ్లను పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని పనుల పురోగతిపై వేగం పెంచాలన్నారు హౌసింగ్ అధికారులకు కాంట్రాక్టర్లకు వారు సూచనలు ఇచ్చారు ఈ సమావేశంలో ఆర్డిఓ శ్రీనివాస్ డి ఎం హెచ్ ఓ కోటాచలం డిప్యూటీ డి ఎంహెచ్ఓ నిరంజన్ హుజూర్నగర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ ప్రవీణ్ కుమార్ లింగగిరి పిహెచ్సి డాక్టర్ కళ్యాణి డి టిడిఓ శంకర్ తహసిల్దార్లు జ్యోతి మంగ సురేందర్ రెడ్డి కమలాకర్ హౌసింగ్ డిఇ విజయ్ సింగ్ ఆశా కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మురికి కూపాలుగా వీధులు

నవతెలంగాణ-మఠంపల్లి



మండలంలో అనేక గ్రామాల్లో ప్రజలు జ్వరాలతో బాధపడుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాలలో చిన్నపాటి వర్షం వచ్చిన నీటి నిల్వతో మురికి కూపాలుగా మారి చెత్తాచెదారంతో దుర్గంధం వెదజల్లుతోంది. ఇండ్లకు దగ్గర్లోనే పెంట దెబ్బలు ఉండటంతో దోమల విపరీతంగా చేరి రకాల జ్వరాలకు దారి తీస్తున్నాయి.ఉదాహరణకు మండలంలో రఘునాథపాలెం లో 9వ వార్డులో వర్షపు నీరు నిల్వతో చెత్త,చెదారంతో నిండుకొని చిన్నపాటి నీటి కుంటలా కనిపిస్తుంది. అందులో దోమలకు తోడు, పందుల బీభత్సవం సృష్టిస్తున్నాయని ఆవాడ ప్రజలు వాపోతున్నారు.తీవ్రంగా వాసనతో ఇళ్లల్లో ఉండలేకపోతున్నామని,ఎవరికి చెప్పినా పట్టించుకోవడం లేదని,వెంటనే మురుగు నీరు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆవాడు ప్రజలు కోరుతున్నారు,లేనిపక్షంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామన్నారు.

నరసింహుని హుండీ లెక్కింపు

నవతెలంగాణ-మఠంపల్లి

మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహుని హుండీ ఆదాయం 12 లక్షల 71వేల 810 సమకూరినట్టు కార్యనిర్వాహణాధికారి సిరికొండ నవీన్ తెలిపారు. ఈ విషయమై మాట్లాడుతూ బుధవారం మే 27 నుండి ఆగస్టు 21 వరకు ఆలయంలోని వివిధచోట్ల ఏర్పాటు చేసిన హుండీలను లెక్కించడం జరిగిందన్నారు.దేవాదా అసిస్టెంట్ కమిషనర్ రమేష్, ఆలయ అనూష ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు, చెన్నూరు విజయ్ కుమార్‌ల సమక్షంలో లెక్కించడం జరిగిందన్నారు.



పాఠశాలలో కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-చిలుకూరు

విద్యార్థులు మంచి పట్టుదలతో చదువుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ అన్నారు. బుధవారం మండలంలోని సీతారాంపురం నారాయణపురం జెడ్పీ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు పాఠాలు బోధించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు కృషి పట్టుదలతో చదివి భవిష్యత్తులో గొప్ప వ్యక్తులుగా సమాజానికి సేవా సహాయ కార్యక్రమాలు చేయాలన్నారు నేటి విద్యార్థులే రేపటి పౌరులుగా ఎదగాలన్నారు ఆయన వెంట కోదాడ ఆర్డీఓ కిషోర్ కుమార్ ఎంఈఓ సలీం షరీఫ్ ఆయా పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-చిలుకూరు

మండలంలోని బేతవోలు జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థులకు ఆయేషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్ సైబర్ నేరాలపై బుధవారం నిర్వహించిన అవగాహనా సదస్సులో ముఖ్య అతిథిగా ఏఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు, యువకులు గంజాయి సైబర్ నేరగాళ్ల మాయలో పడవద్దన్నారు. బ్యాంకు ఖాతా ఏటీఎం ఓటీపీలలో వివరాలు ఇవ్వరాదన్నారు సైబర్ మోసాలపై 1930 ట్రోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలన్నారు. 100కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ ఈ కార్యక్రమంలో జడ్పీ పాఠశాల హెచ్ఎం సైదయ్య కృష్ణారెడ్డి ఉపాధ్యాయులు చాంద్ పాషా నరసింహారావు లింగయ్య నాగరాజు అయేషా ఫౌండేషన్ అధ్యక్షులు ఇమామ్ జాన్ పాషా రహీం పాల్గొన్నారు.

బొల్లం మల్లయ్యవి అర్థరహిత ఆరోపణలు

- కాంగ్రెస్ నాయకులు రాయపూడి వెంకటనారాయణ

నవతెలంగాణ-కోదాడరూరల్

మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు అర్థరహితమైనవని తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపూడి వెంకటనారాయణ, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ సభ్యురాలు స్వరాజ్యలక్ష్మి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలో సైతం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నియోజకవర్గన్ని వందల కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేస్తుంటే, కావాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పసలేని ఆరోణలు చేస్తున్నారని అన్నారు. కోదాడలో ఎమ్మార్పీ కంటే 15 రూపాయలు ఎక్కువగా లిక్కర్ అమ్ముతున్నారని కాంగ్రెస్ నాయకుల పై అసత్య ఆరోపణలు చేయడం కాదన్నారు.

కులాంతర వివాహాలతో కుల రహిత సమాజం సాధ్యం

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి

నవతెలంగాణ-సూర్యాపేట



కులాంతర వివాహాలతో కులరహిత సమాజాన్ని స్థాపించగలమని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు.బుధవారం స్థానిక ఎం.వి.ఎస్ భవనంలో మోతే మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన కొరిపల్లి గౌతమ్ చివ్వెంల మండలం చందుపట్ల గ్రామానికి చెందిన కొడిదల నాగలక్ష్మిల కులాంతర వివాహాన్ని ఆ ఆధ్వర్యంలోచేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. సమాజంలో నిచ్చెన మెట్ల వ్యవస్థలగా కొనసాగుతున్న కులాన్ని నిర్మూలించాలంటే కులాంతర వివాహాలతోనే సాధ్యమవుతుందన్నారు.కుల రహిత సమాజాన్ని స్థాపించడం కోసం కులాంతర వివాహాలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. కులాంతర వివాహాలను ప్రభుత్వం ప్రోత్సహించి తగిన పారితోషికం అందించాలని కోరారు. కులాంతర వివాహం చేసుకున్న జంటలకు రక్షణ కల్పించినప్పుడే వారికి మనోధైర్యం కలుగుతుందన్నారు. కులాలు వేరైనా కుల కట్టుబాట్లను వ్యతిరేకించి ఒక ఆదర్శవంతమైన జీవితాన్ని గడపడం కోసం కులాంతర వివాహాలు చేసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. కులాంతర వివాహం చేసుకున్న జంటకు పలువురు సామాజిక సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పిండిగ నాగమణి, డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు జె.నరసింహారావు, అమ్మాయి తల్లిదండ్రులు కోడిదల శ్రీను, పిచ్చమ్మ, అబ్బాయి తల్లిదండ్రులు కొరిపెల్లి నరసయ్య, రమణ సామాజిక సంఘాల నాయకులు గుద్దేటి పెద వెంకన్న, కోడిరెక్క కొండలు, కొండేటి ఉపేందర్,ఓర్సు కృష్ణయ్య,వంగాల మీనయ్య, కత్తుల రవి,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలిస్తున్నాం



- డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమంలో సీఐ చరమందరాజు

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని మోడల్ కాలేజీ, హైస్కూల్‌లో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, విద్యార్థులకు బుధవారం సీఐ చరమందరాజు అవగాహన కల్పించి మాట్లాడారు. విద్యార్థులు, యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలని,సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దన్నారు.సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ కాలేజీ, హై స్కూల్ ప్రిన్సిపల్ రమేశ్ కుమార్, ఉపాధ్యాయులు జాకీర్, సైదైయ్య, లక్ష్మణ్, నాగరాజు, ఉపాధ్యాయుని వాణి, భారతి, పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ ఆనంద్ నాయక్, కానిస్టేబుల్ వి. విజయ్ కుమార్, హెూం గార్డు వెంకన్న పాల్గొన్నారు.

గ్రామసభలో ఉపాధి హామీ కూలీల ఆందోళన

నవతెలంగాణ-కోదాడరూరల్



మండల పరిధిలోని చిమిర్యాల గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఉపాధి హామీ కూలీలు బుధవారం ఆందోళన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా మండలంలో ఉపాధి హామీ పనులకు సంబంధించిన డీఆర్పి అధికారులు ఆడిట్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామసభలు నిర్వహించి ఉపాధి హామీ పనులలో ఉన్న సమస్యలను ఉపాధి హామీకూలీలను, మెట్లను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా చిమిర్యాల గ్రామంలో నిర్వహించారు కాగా ఉపాధి హామీ కూలీలు మాట్లాడుతూ మంగళ్ తండా, చిమిర్యాల గ్రామాలను కలుపుకొని ఉపాధి హామీ కూలీలు మొత్తం 400 మంది ఉండగా వారిలో ఫీల్డ్ అసిస్టెంట్ అనుకూలంగా ఉన్న వ్యక్తులకు మాత్రమే పనులు కల్పిస్తూ ఉన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్ పై విచారించి చర్యలు తీసుకోవాలని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో అధికారులు స్పందిస్తూ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకుని వెళ్తామని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రామచంద్రరావు, మండల పంచాయతీ అధికారి పాండు రంగన్న, సెక్రటరీ వీరబాబు, ఆడిటర్లు సతీష్, నవీన్, గ్రామస్తులు కొండ పూర్ణ, ఏసు, అప్పారావు, బాబు, ప్రసాద్ పాల్గొన్నారు.

పురాతన భవనాన్ని తొలగించాలి

నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా వున్న పురాతన భవనాన్ని వెంటనే కూల్చివేయాలని సామాజిక కార్యకర్త గంధం సైదులు కోరారు. శిథిలావస్థ కు చేరి కూలేందుకు సిద్ధంగా వున్న పాత బిల్డింగ్‌ను బుధవారం పరిశీలించారు. దశాబ్దాలపాటు ఈ భవనంలోనే మండల ప్రజలకు వైద్య సేవలు అందించారు. అయితే ఈ భవనం కార్యకలాపాలకు అనుకూలంగా లేక పోవటంతో మరో భవనం నిర్మించి వైద్యం అందిస్తున్నారు. పిహెచ్‌సి భవనాన్ని మరింత విస్తరించేందునిధులు మంజూరైయ్యాయి. ఆ బిల్డింగ్‌కు అడ్డుగా వుండటంతో వెంటనే పాత భవనాన్ని తొలగించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.



మోడీ ప్రభుత్వానికి మాలలు తగిన గుణపాఠం చెబుతారు

- మాల మహానాడు రాష్ట్ర గౌరవ అధక్షులు పివి రావు

కోదాడరూరల్ : మోడీ ప్రభుత్వానికి మాలలు తగిన గుణపాఠం చెబుతారని మాలమహానాడు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పివి రావు అన్నారు. బుధవారం ఎస్సీ ఎస్టీ వర్గీకరణ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా మాల ఐక్యవేదిక భారత బంధు పిలుపుమేరకు ఆంధ్ర బోర్డర్ రాంపురం క్రాస్ రోడ్ వద్ద జిల్లా అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జాతీయ రహదారి 65 పై నిరసన వ్యక్తం చేశారు. సమీపంలో ఉన్న పోలీసులు విషయం గ్రహించి ట్రాఫిక్ జామ్ సమస్య తలెత్తకుండా పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షులు గోస్ గోపి, మండల అధ్యక్షులు ఎర్రమల నాగార్జున్, గ్రామ శాఖ అధ్యక్షులు అప్పారావు, మోర్ గోపి, బోయల గోపి, మేడం శ్రీను ,ఎర్రమల చిట్టిబాబు, దానియేలు, ఎర్రమల ఉపేందర్ ,ఎర్రమల చింటూ, ఎర్రమల పేతురు, డీజే సురేష్, గాదర్ శేఖర్, బలరాం, మెండం నాగరాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
బుధవారం | ఆగస్టు 22, 2024 | www.navatelangana.com

పీహెచ్‌సీలో ఇమ్యూనైజేషన్ అధికారి తనిఖీ



నవతెలంగాణ-వలిగొండ

మండల పరిధిలోని వేముల కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రాలను బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రామక్రిష్ణ రావు ఆకస్మికంగా తనిఖీ చేసారు. అన్ని రికార్డులను పరిశీలించారు. ఔట్ పేషంట్స్ సర్వీస్‌లను పరీక్షించారు. జ్వర కేసుల నమోదును పరిశీలించారు. అనంతరం వేముల కొండ ఆరోగ్య ఉప కేంద్రం లో పిల్లలకు టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. అర్హులైన పిల్లలందరికీ టీకాలు వేయాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రసిధ్, సూపర్వైజర్ లు ప్రవీణ్, అనురాధ, మరియమ్మ, ఏఎన్ఎం వినోద, సుస్మిత, కృష్ణ వేణి, సౌజన్య, రామలీల, కవిత, సూర్యకాంతం, పావని నీరజ పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో బ్రిలియంట్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన నాలుగవ జాతీయ కుంగ్‌ఫూ, కరాటే పోటీల్లో బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్స్ సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ నక్క కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీర దారుఢ్యం పెంచుకోవడంతో మానసిక ప్రశాంతతకు ఈ పోటీలు ఉపయోగపడతాయని అన్నారు. చదువుతోపాటు బహుముఖ కార్యక్రమాలలో పాల్గొనాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మాధవి, రాణి, అశోక్, ముంతాజ్ బేగం, మాధవి, రాజు, హమీద్ పాల్గొన్నారు.

పేదలందరికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కొండమడుగు నర్సింహ



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్న పేదలందరికి వెంటనే నూతన పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. బుధవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని వ్యవసాయ కార్మికసంఘం మండల కార్యాలయంలో ఆ సంఘం మండలకమిటీ సమావేశం మండల ఉపాధ్యక్షులు బోయ యాదయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 60, 70 సంవత్సరాలుగా మండల పరిధిలోని తూప్రాన్‌పేట, దండుమల్కాపురం, ధర్మోజిగూడెం, పీపల్‌పహడ్, చిన్నకొండూరు, సింగరాయచెరువు, మందోళ్లగూడెం, ఎస్.లింగోటం గ్రామాల్లో వివిధ సామాజిక తరగతులకు చెందిన వందలాది మంది పేదలు ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. ఆ కాలంలో భూమిలేని పేదలందరికి ఆనాటి ప్రభుత్వం భూములను పంపిణీచేసి పట్టాలు ఇవ్వడంతో ఆ భూములను పైసా పైసా కూడబెట్టుకొని రెక్కలు ముక్కలు చేసుకొని సాగులోకి తెచ్చి, ఆ భూమి మీద ఆధారపడి బతుకుతున్న పరిస్థితి ఉందన్నారు. కానీ గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ధరణి పేరుతో వారందరికి నూతన పాసుపుస్తకాలు ఇవ్వకుండా ఆపడంతో వారికి ప్రభుత్వం నుండి అందాల్సిన రైతుబంధు, రైతు బీమా అందకపోవడంతో బ్యాంకుల నుండి రుణాలు పొందలేకపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వమైనా సాగులో ఉండి సేద్యం చేసుకుంటున్న భూమికి పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా సహాయకార్యదర్శి గుంటోజు శ్రీనివాస్‌చారి, మండల ప్రధానకార్యదర్శి బొజ్జ బాలయ్య, సహాయకార్యదర్శి మానె సాలయ్య, ఉపాధ్యక్షులు పొట్ట వెంకటయ్య, కమిటీ సభ్యులు నత్తి నరేశ్, యాట ముత్యాలు, సంగం సత్తమ్మ పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి



- జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే

నవతెలంగాణ-వలిగొండ

భారీ వర్షసూచనల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే సూచించారు. బుధవారం సంగెం భీమలింగంకత్వ బ్రిడ్జి వద్ద మూసీ నది వరదను ఆయన పరిశీలించి మాట్లాడారు. భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వరద ప్రవాహం అధికంగా వున్నప్పుడు బ్రిడ్జిపై రాకపోకలను నిలిపివేసి బారికేడింగ్ ఏర్పాటుతో 24 గంటల పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా చెరువులు, కుంటల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని, వాగులు, కల్వర్టులు పొంగి ప్రవహిస్తున్న చోట ప్రత్యేకంగా హెచ్చరిక బోర్డులు, బారికేడింగ్ భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వెంట తహశీలుదారు పి.శ్రీనివాసరెడ్డి, పంచాయితీ సెక్రటరీలు, నీటిపారుదల శాఖ అధికారు ఉన్నారు.

గ్రామకంఠ భూమి కబ్జా పట్ల గ్రామస్తుల తిరుగుబాటు

నవతెలంగాణ-మోటకొండూర్



మండల పరిధిలోని సికింద‌ర్‌నగర్ గ్రామానికి చెందిన 533బి సర్వే నంబర్‌లోని 8.07 ఎకరాల గ్రామకంఠ భూమిని అక్రమార్కులు అవినీతి అధికారుల సహకారంతో అక్రమంగా భూమిని తమ పేర్లపై రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ విషయం తెలిసి గ్రామస్తులు మోటకొండూర్ మండలంలోని ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడించారు. మోత్కుపల్లి శాసన సభ్యులుగా ఉన్న సమయం గ్రామ ప్రజలకు కేటాయించిన భూమిని అక్రమంగా ఏవిధంగా మరొకరి పేరుపై రిజిస్ట్రేషన్ చేస్తారని అధికారులను గ్రామస్తులు ప్రశ్నించారు. ఎంఆర్ఓ కార్యాలయంలో ఫిర్యాదు చేసి తర్వాత పోలీసు స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశారు. ఇటువంటి అక్రమాలను అరికట్టాలని గ్రామ ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొలగాని జయరములు, భూమండ్ల శ్రీనివాస్, గ్రామస్తులు పెద్దకోట్ల చిన్నయ్య, మదాను అజయ్ కుమార్, చిన్నబతిని బాలస్వామి, పోలిశెట్టి మరయ్య, పోలిశెట్టి అర్లప్ప, పోలిశెట్టి ప్రేమ్ కుమార్, వినయ్, ఇన్నషమ్మ, మర్య గోరింట, జ్యోస్న, అభిషేక్ మిగతా గ్రామస్తులు పాల్గొన్నారు.

సాంకేతిక కారణాలతోనే రుణమాఫీ జాప్యం



- డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

సాంకేతిక కారణాలతోనే కొంతమంది రైతుల పేర్లు రుణమాఫీ జాబితాలో రాలేదని డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న సహకార సంఘాల్లో రుణాలు తీసుకున్న 89 వేల మంది రైతులకు రూ.500 కోట్ల రుణమాఫీ రావాల్సి ఉండగా 52,708 మందికి రూ.280 కోట్లు మాత్రమే వచ్చిందన్నారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల అర్హులైన కొంతమంది రైతులకు పేర్లు రుణమాఫీ జాబితాలో రాలేదన్నారు. త్వరలో రైతులందరికీ రుణమాఫీ వర్తింప చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు ఇచ్చే పంట రుణాలు రూ.1లక్ష నుంచి1,50వేలకు పెంచినట్లు చెప్పారు. ప్రభుత్వం ఎస్ఎల్ఎం పథకం కింద ఇచ్చే 50 శాతం సబ్సిడీ రుణాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలన్నారు. లాభాల బాటలో నడిపిస్తున్న నారాయణపురం,గుజ్జ ప్రాథమిక సహకార సంఘాల పాలకమండలి, సిబ్బందిని ఆయన అభినందించారు.సంఘాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. నూతనంగా నిర్మించనున్న నారాయణపురం పిఎసిఎస్ భవన నిర్మాణం, పెట్రోల్ బంక్‌లను, వీలైనంత తొందరలో స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చేతుల మీదుగా నిర్మాణం పనులు ప్రారంభిస్తామన్నారు. ఈయన వెంట పిఎసిఎస్ చైర్మన్లు జక్కిడి జంగారెడ్డి,దోడ యాదిరెడ్డి,డైరెక్టర్లు బొడ్డుపల్లి గాలయ్య, జంగయ్య, గడ్డం పెంటయ్య, నాయకులు జక్కిడి బాల్రెడ్డి, మందుగల బాలకృష్ణ, ఏపూరి సతీష్, కొండ్రెడ్డి నరసింహ, రాచకొండ రమేష్,భద్రగోని నరసింహ, నాగరాజు ఉన్నారు.

విద్యార్థినులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



విద్యార్థినులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పాలకుర్ల శివయ్యగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పాలకుర్ల మురళిగౌడ్ తెలిపారు. చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో పదో తరగతి చదివి హయత్‌నగర్‌లోని నారాయణ కళాశాలలో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్‌తోపాటు సివిల్స్ చదువుతున్న పేద విద్యార్థిని వై.అక్షయ పై చదువుల కోసం బుధవారం పట్టణకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో పాలకుర్ల శివయ్యగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మురళిగౌడ్ అక్షయకు లక్ష రూపాయల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ భవానీ, ఉపాధ్యాయినులు వనిత, లక్ష్మీ తనుశ్రీ, అనిత పాల్గొన్నారు.

టాక్ టైమ్ కేఫ్ బ్రాంచి ప్రారంభం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మండలకేంద్రంలోని హైండ్లూమ్ మార్కెట్ రోడ్డులోని చౌటుప్పల్ కాంప్లెక్స్ దగ్గర టాక్ టైమ్ కేఫ్ నూతన బ్రాంచీని బుధవారం ప్రముఖ కవి, రచయిత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టాక్ టైమ్ కేఫ్ సంస్థ ఫౌండర్ ఆవనగంటి సతీశ్ ఏర్పాటుచేసిన నూతన సంస్థ మొదటి ఫ్రాంచైజీని మహిళలకు ఇవ్వడం శు భసూచకమన్నారు. బ్రాంచీ ఓనర్స్ ఆవనగంటి గౌరీసతీశ్, కోళ్ల శైలజసైదులు ఏర్పాటుచేసిన బ్రాంచీ అంచెలంచెలుగా ఎదగాలని, మహిళలు ఇలాంటి బిజినెస్‌లు ఏర్పాటుచేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, ఆకాశ్ ప్రజా ఫౌండేషన్ ఛైర్మన్ దుబ్బాక ఆకాశ్‌రెడ్డి, కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, నాయకులు గోశిక కరుణాకర్, భాస్కర్, నాగరాజు, శేఖర్, లింగస్వామి, సుధాకర్, బుగ్గరాములు, సైదులు, సాయికుమార్, శేఖర్‌రెడ్డి, నరేశ్, మురళీధర్, స్వామి, నాగేశ్, మల్లేశ్, మహేశ్, నర్సింహ పాల్గొన్నారు.

100శాతం రైతురుణమాఫీ అమలు చేయాలి



- కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రైతులకు 100 శాతం రుణమాఫీని అమలు చేయాలని చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో బుధవారం భువనగిరి జూనియర్ కళాశాల నుండి కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీని నిర్వహించి, అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రాంత ప్రచారక్ లేగల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల సందర్భంగా వ్యవసాయదారులకు రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీని ఎలాంటి నిబంధన లేకుండా వ్యవసాయదారులందరికీ వర్తింప చేస్తామని చెప్పి ఇప్పుడు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పట్టాదారు పాసు బుక్కు, ఉద్యోగస్తులు, పెన్షనర్లు అని సుమారు 40 నుండి 50 శాతం రైతాంగానికి రుణమాఫీ జరగలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంగ్ జిల్లా అధ్యక్షులు పోకల యాదగిరి, కార్యదర్శి కాటం ఐలేష్, జిల్లా సభ్యత్వ ప్రముఖ సాధినేని రవీందర్, చీర శ్రీనివాస్ ఆలేరు అధ్యక్షులు, పారుపల్లి సంజీవరెడ్డి రాజాపేట అధ్యక్షులు, భారతీయ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మాణిక్య రెడ్డి, భువనగిరి మండల అధ్యక్షులు సురేష్ లు పాల్గొన్నారు.

రుణమాఫీతో రైతుల సంతోషం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



రైతు రుణమాఫీతో మాసాయిపేట రైతులు సంతోషంతో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ యాదగిరిగుట్ట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యేమాల ఏలేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశ చరిత్రలో తొలిసారి రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ మాసాయిపేట గ్రామంలో అధిక శాతం రైతులకు చేరిందని, రుణమాఫీ కానీ రైతులు ఎవరైనా ఉంటే మండలంలోని అగ్రికల్చర్ ఆఫీస్, మాసాయిపేట క్లస్టర్ రైతు వేదికలో రైతుల నుండి దరఖాస్తుల స్వీకరిస్తున్నారని, రైతులు రుణమాఫీ సమస్యల పరిష్కారానికి నోడల్ అధికారులను కూడా నియమించింది అని, రుణమాఫీ కానీ రైతులు ఉంటే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- మహిళా సాధికారిత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ కుమారి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా వృద్ధులకు రావాలని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం కోఆర్డినేటర్ కుమారి కోరారు. బుధవారం జిల్లా మహిళాశిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ అద్వర్యములో భువనగిరి ప్రాజెక్ట్ బోలేపల్లి సెక్టార్ పగిడిపల్లి -అంగన్‌వాడీ కేంద్రంలో, గిరిజనుల ఆశ్రమ గురుకుల పాఠశాల పగిడిపల్లిలో 100 రోజుల సంకల్ప్ కార్యకలపాల బాగంగా జిల్లా మహిళా సాధికరత బృందం పాల్గొని, మాట్లాడారు. కార్యక్రమంలో బాగంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం బృందం, స్పెషలిస్ట్ ఫైనాన్షియల్ లిటరసీ మనీషా మహిళాలకు ఉపాధి అవకాశాలు ప్రభుత్వ ఇచ్చే పథకాలు వినియోగించుకొని మహిళలు వృద్ధిలోకి రావాలని అన్నారు. ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్‌లు, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్లు 181, 1098 ఆపద సమయంలో ఈ నెంబర్లను సంప్రదించగలరని అన్నారు. అనంతరం గిరిజనుల పాఠశాలలో బేటీ బచావో బేటీ పఢావో కార్య కలాపాలలో గ్రంధాలయంను ప్రారంభించారు. ఈ కార్యక్రమములో జిల్లా మహిళా సాధికారత కేంద్రం సభ్యులు హర్ష, భార్గవి, నిఖిత, మనీషా, సూపర్‌వైజర్ లక్ష్మి, స్కూల్ ప్రిన్సిపాల్, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.

నీలం నవీన్ కుమార్‌కు డాక్టరేట్

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండల కేంద్రానికి చెందిన నీలం నవీన్ కుమార్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టర్ రేట్ పొందారు. డాక్టర్ కనకదుర్గాంబ పర్యవేక్షణలో స్టడీ ఆన్ స్కాలస్టిక్ బ్యాక్ వార్డెనేస్ ఆఫ్ హై స్కూల్ స్టూడెంట్స్ ఇన్ నల్లగొండ డిస్ట్రిక్ట్ ఆఫ్ తెలంగాణ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను ఉస్మానియా విద్యాలయం నుంచి డాక్టర్ రేట్ ప్రదానం చేశారు. నవీన్ కుమార్ ను కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు, అధ్యాపకులు,మిత్రులు అభినందించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై

నవతెలంగాణ-రాజాపేట

వర్షాలు పడుతున్న సమయంలో ప్రజలు రైతులు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని రాజపేట ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆదేశాల మేరకు ఆయన వివరాలు వెల్లడించారు. వర్షం పడే సమయంలో కూలీలు, రైతులు, ప్రయాణీకులు చెట్ల కిందకు వెళ్లొద్దని పిడుగులు పడే పరిస్థితులు ఉన్న సమయంలో సెల్ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేయాలని లేకపోతే ఫ్లైట్ మోడ్‌లో ఉంచాలని సూచించారు. చోరీల నివారణకు యువత పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇచ్చి రాత్రి వేళలో గస్తీలు నిర్వహించాలని కోరారు.

మహానాడు ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-రాజాపేట

జాతీయ మాల మహానాడు ఎస్సీ విభజనకు వ్యతిరేకంగా భారత్ బంద్ పిలుపుమేరకు బుధవారం రాజపేట గ్రామంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేసి బంధు కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహం పాదాల వద్ద వినతి పత్రాన్ని సమర్పిస్తూ నిరసనను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుర్రం నరసింహులు, మండల అధ్యక్షులు మన్నే యాదగిరి, ఉపాధ్యక్షులు గొర్రె మల్లేశం, మండల నాయకులు గుర్రం పాండు, ఎర్ర గోకుల జస్వంత్, మన్నె రాములుతుంగ బాలరాజు, వంపు బాబురావు, ఒంపు కనకరాజు, ఎర్ర గోకుల రంజిత్ పాల్గొన్నారు

ధరలకు అనుగుణంగా వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-ఆలేరు టౌన్

పేరిగిన ధరలకు అనుగుణంగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని కోరుతూ ఆలేరు మండల కేంద్రంలో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. గత 20 సంవత్సరాల నుండి వేతనాలు పెరగలేదని, వేతనాలు పెంచి ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఔట్సోర్సింగ్ సిబ్బంది, శానిటేషన్, ఆయుష్, ఆరోగ్యశ్రీ సిబ్బంది పాల్గొన్నారు.

వయ్యారిభామ మొక్కలపై అవగాహనా వారోత్సవాలు

నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



మండలంలోని ముత్తిరెడ్డిగూడెం, బొల్లెపల్లి, అనాజిపురం, కునూరు, మూటకొండూరు గ్రామాలలో వయ్యారిభామ (పార్థునియం) మొక్కలపై గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమ విద్యార్థినీలతో కలిసి రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. రైతు వేదిక ప్రాంగణాల్లో, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహనను కల్పించారు. ఈ మొక్కలు మన దేశంలో 1956లో గోధుమలు దిగుమతి చేస్తున్నప్పుడు మన దేశంలోకి వచ్చిందని, ప్రస్తుతం దేశమంతా విస్తరించిందని తెలిపారు.వయ్యారిభామ యొక్క పుప్పొడి రేణువులు గాలిలోని ఎండిపోయిన మొక్క భాగాలు, మూలాలు వల్ల డెర్మటైటిస్, ఆస్తమా వంటి ఏలర్జీలు కలుగుతున్నాయని తెలిపారు. వీటి నివారణకు పుష్పించే ముందు భూమి నుండి వేర్లతో సహా తొలగించాలని, 2, 4-డి 0.2శాతం పిచికారీ చేసిన తర్వాత 15 రోజులలో నిర్మూలించాలన్నారు. పెంకు పురుగులు ఈ మొక్కలను తింటాయని, కనుక రసాయనాలు ఎక్కువగా పిచికారి చేయకూడదని, బంతి పూల మొక్కల తో పంట మార్పిడి చేయాలని, దమ్ము చేసిన తరవాత వారి నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, విద్యార్థులు పాల్గొన్నారు.

అలాగే.. అనాజిపురం గ్రామంలో ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ బి అనిల్ కుమార్, శాస్త్రవేత్త కే మమతతో కలిసి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీశైలం, విద్యార్థులు పాల్గొన్నారు.

'మహిళలపై అఘాయిత్యాలను అరికట్టాలి'



నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

మహిళలపై అఘాయిత్యాలను అరికట్టాలని, కలకత్తాలో వైద్య విద్యార్థిపై లైంగికదాడి, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలంటూ బుధవారం భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీడీఎస్‌యూ పీవైఎల్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవైఎల్ పట్టణ కార్యదర్శి పగడాల శివ మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమౌతున్నాయన్నారు. ట్రైని డాక్టర్‌పై అఘాయిత్యానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించి ఆ డాక్టర్ కుటుంబానికి న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ సిహెచ్ ,నరేష్ కుమార్ రెడ్డి, రాము, బాబు, కరుణాకర్ ,పి డి ఎస్ యు విద్యార్థులు భావన, త్రిజ, జ్యోతి, శ్రీ చందన అక్షయ, అస్మిత, వైష్ణవి, శివాని, వర్షిని, మనిషా, పివైఎల్ పట్టణ నాయకులు పూత గళ్ళ నరసింహ, లక్ష్మీనారాయణ, దేవేందర్ పాల్గొన్నారు.

వయోవృద్ధులు హక్కులను వినియోగించుకోవాలి

- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ప్రదీప్

నవతెలంగాణ-రామన్నపేట



వయోవృద్ధులు (సీనియర్ సిటిజన్స్) తమకు ప్రభుత్వం కల్పించిన సంక్షేమ పథకాలను, చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ప్రదీప్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్ చందన కోరారు. బుధవారం స్థానిక కోర్టు ఆవరణలో మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ ఆక్ట్ అమల్లోకి వచ్చిందని, ఆ చట్టాన్ని వృద్ధులందరూ వినియోగించుకోవాలని వారు సూచించారు. వృద్ధులందరూ ఒకరి నుంచి మరొకరికి ఈ విషయాలన్నిటిని తెలియజేయాలని వారు తెలిపారు. వృద్ధులైన తల్లిదండ్రులను పోషించని కొడుకు, కూతుర్లపై చట్టపరంగా కేసు వేసి కోర్టును ఆశ్రయించి మెయింటెనెన్స్ గాని, గృహవసతి గాని, వైద్య ఖర్చులను పొందవచ్చునని వారు తెలిపారు. అనంతరం సీనియర్ సిటిజెన్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ యాపాల కృష్ణారెడ్డి, దుశర్ల నరేందర్ రావు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎంఏ మజీద్, రిటైనర్ లాయర్స్ మామిడి వెంకటరెడ్డి, సత్తయ్య, డేవిడ్, జినుకల ప్రభాకర్, ఉయ్యాల హనుమంతు గౌడ్, పాల్వంచ జగతయ్య, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మొగులయ్య, స్వామి, కోర్టు సూపరిండెంట్లు గంగాభవాని, శివరాజు పాల్గొన్నారు.

శాస్త్రీయ విద్యావిధానం కోసం ఉద్యమించండి

- పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



భారత దేశంలో మేకాలె ప్రవేశపెట్టిన బానిస విద్యను రూపుమాపి, శాస్త్రీయ విద్యా విధానం కోసం విద్యార్థులు సంఘటితంగా ఉద్యమించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆలేరు మండల కేంద్రంలో పీడీఎస్‌యూ జిల్లా నిర్మాణ జనరల్ బాడీ సమావేశం బి శ్రవణ్, టీ శ్రవణ్ అధ్యక్షన బుధవారం నిర్వహించారు. బ్రిటిష్ వారు వారి పాలనకు అనుకూలంగా భారత దేశంలో గుమస్తా గిరి బానిస విద్యను ప్రవేశపెట్టారని తెలిపారు. విద్యా విధానాన్ని పూర్తిగా రూపుమాపి శాస్త్రీయ విద్యను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం పీడీఎస్‌యూ జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా అంగడి కరుణాకర్(ఆలేరు) ఉపాధ్యక్షులుగా తుంగ శ్రవణ్ కుమార్, (రాజపేట)కార్యదర్శిగా బూడిద శ్రవణ్ కుమార్(యాదగిరి గుట్ట) సహాయ కార్యదర్శిగా అంగడి సూర్యం (ఆలేరు) కోశాధికారిగా నాగెల్లి ప్రశాంత్ (పోచంపల్లి), కార్యవర్గ సభ్యులుగా బరిగె శివ(యాదగిరి గుట్ట) సిరిపంగి శివ(సంస్థాన్ నారాయణపురం) పంగ సుధీర్(ఆలేరు) కొమ్ము చంటి (పోచంపల్లి) పంగ కల్పన(ఆలేరు) తోపాటు మొత్తం 13 మందితో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.

కెమికల్ వ్యర్థాలతో చేపలు మృతి

నవతెలంగాణ-బొమ్మలరామారం



కెమికల్ ఇండస్ట్రీస్‌లోని ప్రమాదకరమైన వేస్ట్ కెమికల్స్‌ను స్థానికంగా ఉండే చెరువులు, కుంటల్లోకి వదులుతున్నారు. దీంతో ఆ చెరువుల్లోని వేలాది చేపలు మృత్యువాత పడుతున్నాయి. బొమ్మలరామారం మండలంలోని రామలింగపల్లి, రంగాపురం చెరువులో చుట్టూ పక్కల ఉన్న కెమికల్ కంపెనీల నుండి వేలువడే వ్యర్థ రసాయనాలను కుంటలు చెరువులులలోకి వదులుతున్నారు. పారిశ్రమలు వ్యర్థం రసాయన కలుషిత నీరు త్రాగి మృత్యువాత పడుతున్నాయని, మత్స్యకారులకు నష్టపరిహారం అందించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యకల శ్రీశైలం డిమాండ్ చేశారు. వ్యర్థ రసాయన నీరు త్రాగడం వలన చేపలు మృతి చెందాయని గ్రామస్తులు, మత్స్య కార్మికులు బుధవారం తాసిల్దార్ కార్యాలయం ముందు మృతి చెందిన చేపలను పట్టుకొని నిరసన తెలిపారు. అనంతరం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో చెరువులను పరిశీలన చేయడం జరిగింది. ర్యకల శ్రీశైలం మాట్లాడుతూ.. పొల్యూషన్ సమస్యపై అనేకసార్లు పీసీబీ అధికారులకు వినతిపత్రాలు ఇచ్చిన దున్నపోతు మీద వాన పడ్డట్లుగా ఉందని. వెంటనే పరిశ్రమలు వెదజల్లే కాలుష్యం మీద చర్యలు తీసుకోకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పరిశ్రమల ముందు పీసీబీ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. వీరితోపాటు మండల కమిటీ సభ్యులు గూదే ఎల్లయ్య, మైలారం లక్ష్మయ్య, ముక్కల పున్నమ్మ, భూక్య రమేష్, మేడమైన కిష్టయ్య, గొల్లన్ కొండ బ్రహ్మచారి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | ఆగస్టు 22, 2024 | www.navatelangana.com

జాతీయ స్థాయిలో రాణించాలి

ఎమ్మెల్యే బిఎల్ఆర్



నవతెలంగాణ-మిర్యాలగూడ

గత ఆదివారం నాడు భువనగిరి పట్టణంలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో సుమన్ చోటోకాన్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా విద్యార్థులు మెడల్స్‌లి సాధించారు. వారిని బుధవారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అభినందించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే ఆత్మ రక్షణకు ఆత్మవిశ్వాసానికి అవసరమని ఆయన పేర్కొన్నారు.క్రీడలో జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. అకాడమి జాతీయ అధ్యక్షులు బూడిద సైదులు మాట్లాడుతూ మా విద్యార్థులు ఈ బహుమతులు గెలుపొందటం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో మాస్టర్ రామకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రైతు ధర్నాకు రానున్న హరీష్ రావు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గంలో నేడు గురువారం 10 గంటలకు ఆలేరు మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో, సిద్దిపేట శాసనసభ్యులు, మాజీమంత్రి, తన్నీరు హరీష్‌రావు, మాజీ శాసన సభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్యగౌడ్ ముఖ్యఅతిథిగ హాజరై రుణమాఫీ కానీ రైతుల కొరకు ధర్నా నిర్వహించనున్నారు. రైతులు, పార్టీ సభ్యులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం మండల కేంద్రంలో బుధవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు.

వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలి

ములకలపల్లి

నవతెలంగాణ-మోతే



వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ. 12 వేలు ఇస్తామని హామీని కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిందని వెంటనే ఆ హామీని అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామంలోని శ్రీనివాస ఫంక్షన్‌హాల్‌లో వ్యవసాయ కార్మిక సంఘం రాజకీయ శిక్షణ తరగతుల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కుటుంబాలు ఆదుకోవడం కోసం అధికారంలో వచ్చిన వెంటనే సంవత్సరానికి రూ. 12 వేలు ఇస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్న నేటికీ అమలుకు నోచుకోలేదని ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇల్లు లేని వ్యవసాయ కార్మికుల పేద కుటుంబాలందరికి ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములలో ఇంటి స్థలము లేని లక్షలాది పేద ప్రజలు గుడిసెలు వేసుకుని నివసిస్తుంటే వాటిని తొలగించి వారిపై అక్రమ కేసులు బనయించి జైలు పాలు చేయటం విడ్డూరంగా ఉందన్నారు 2012 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు వేతనాలు పెంచడం కోసం కనీస వేతన జీవోను తీసుకురావడం జరిగిందన్నారు రెండు సంవత్సరాల ఒకసారి వేతనము జీవోను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గోపాల్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీసు బేరర్స్ సోమపొంగు జానయ్య కన్నయ్య కుమార్ మండల కార్యదర్శి కెపోతయ్య జంపాల స్వరాజ్యం జి సైదా పి వెంకట ముత్యం వనం సోమయ్య ఆర్ రామకృష్ణారెడ్డి బూడిద లింగయ్య సోమ గాని మల్లయ్య చర్లపల్లి మల్లయ్య గుగులోతు కృష్ణ దోస్పాటి శ్రీను పాల్గొన్నారు.

రైతులకు హామీ ఇచ్చి రేవంత్ రెడ్డి మోసం చేశాడు

ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

రుణమాఫీ కానీ రైతులతో నేడు మహాధర్నా

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి సీఎం రేవంత్ రెడ్డి వారిని మోసం చేశారని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి విమర్శించారు. బుధవారం గొంగిడి నిలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో డిసెంబర్ 9 నాటికి రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి రైతులను మోసం చేశారన్నారు. ఆగస్టు 15న మాఫీ చేస్తానని మళ్లీ 60 శాతం మాత్రమే చేశాడని విమర్శించారు. రుణ మాఫీ కాని రైతులు బ్యాంకుల చుట్టూ వ్యవసాయ కార్యాలయం చుట్టూ తిరుగుతూ నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. రుణమాఫీ కానీ రైతులతో నేడు ఆలేరులో భారీ ధర్నా నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు .ఈ ధర్నా కార్యక్రమానికి మాజీ ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు తో పాటు పదిమంది ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు హాజరవుతారన్నారు .రుణమాఫీకి 40 వేల కోట్లు ఖర్చు అవుతుందని ఆ తర్వాత 31 వేలు కోట్లు అని చెప్పి బడ్జెట్లో కేవలం 26 వేల కోట్లు మాత్రమే కేటాయించారు అన్నారు కానీ మూడు విడతలుగా 18 వేల కోట్లు మాత్రం విడుదల చేసింది అన్నారు .ఎవరిని మోసం చేసెందుకో మాటలు మారుస్తున్నారో ముఖ్యమంత్రి రైతాంగానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు .గతంలో రైతుబంధు నిధులు 8000 కోట్లు తాజా నిదులు 17,000 కోట్లను కలిపి రుణమాఫీ చేశారు తప్ప రైతులకు ఆయన చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు ఆలేరులో జరిగే భారీ ధర్నాకు నియోజకవర్గం లోని రైతులందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి టిఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రే వెంకటయ్య మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి పి ఎస్ ఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి టిఆర్ఎస్ పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి మాజీ జెడ్పిటిసి తోటకూర అనురాధ టిఆర్ఎస్ నాయకులు మారేడు కొండల్రెడ్డి బీర్ల మహేష్ మిట్ట వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

వెనిగండ్ల సహకార సొసైటీలో అక్రమాలు

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను

నవతెలంగాణ-నిడమనూరు



మండలంలోని వెనిగండ్ల సహకార సొసైటీ నిర్వాహణలో అన్ని అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని సిబ్బంది ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరు కోటేశ్‌లు విమర్శించారు. బుధవారం స్థానికంగా వారు మాట్లాడుతూ వెనిగండ్ల సొసైటీలో రైతుల నుండి అడ్డగోలుగా వడ్డీ వసూలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని, ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో 8 నెలలకు గాను 9 నెలల వడ్డీ వసూలు చేస్తూ... అడ్డగోలుగా అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారన్నారు. సొసైటీ నిర్వాహణ సక్రమంగా లేదని, సీఈఓ ఎవరో తెలుసుకోలేని పరిస్థితుల్లో రైతులు ఉన్నారని, ఫైళ్లపై సీఈఓ సంతకాలు ఇద్దరు చేస్తూ సొసైటీ నిర్వాహణ గాలికి వదిలేశారన్నారు. రుణాల మంజూరులో రుణాలు పెంచిస్తామని చేతివాటం ప్రదర్శిస్తూ, అక్రమాలకు సిబ్బంది పాల్పడుతున్నాంన్నారు. వాటాదనం పేరుతో రైతుల నుండి వసూలు చేస్తున్నారని, దొంగ ఖాతాలు సృష్టించి, ఒక రైతు కు రెండు ఖాతాలను తెరిచి, రైతుకు తెలియకుండానే డబ్బులు కాజేశారన్నారు. లోన్ తీసుకున్న వారికి రెండు రెట్లు అదనంగా అప్పు చూపిస్తున్నారని, ఇదేంటి అని రైతులు అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ తప్పించుకుంటున్నారన్నారు. వెనిగండ్ల సొసైటీ మొత్తం అవినీతి అక్రమాలకు తో పేరుకుపోయిందని తెలిపారు. తప్పులు తడకగా రుణమాఫీ రైతుల లిస్టు ఉందని, రైతుల పూర్తి వివరాలను నమోదు చేయడంలో లోపం జరిగిందని, తండ్రుల పేర్లు ఇంటి పేర్లు,భర్తల పేర్లు తారుమారుగా లిస్టు చేసి పంపడంతో రుణమాఫీ లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారనివారన్నారు. వెనిగండ్ల సొసైటీలో సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండడం లేదని ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసుకుని విధులకు సక్రమంగా హాజరు కావడం లేదన్నారు. వెనిగండ్ల సొసైటీలో 620 మంది రైతులు లక్ష రుణాలు తీసుకున్నారని కేవలం 380 మంది రైతులకు మాత్రమే మాకు వర్తించిందని, లక్షన్నర తీసుకున్న రైతులు 100 మంది ఉన్నారని 60 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని, వడ్డీతో కలిపి 2 2 లక్షలు రెండు ఉన్న రైతులు 20 మంది ఉన్నారని ఈ విధంగా చూస్తే 50శాతం కూడా సొసైటీలో రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు. నిడమనూరు సొసైటీలో లక్ష తీసుకున్న రైతులు 1126 మంది ఉన్నారని, వీరిలో 496 మందికి మాత్రమే రుణమాఫీ వర్తించిందని, లక్షన్నర తీసుకున్న రైతులు 343 మంది ఉన్నారని 253 మంది మాత్రమే మాఫీ వర్తించిందని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా తప్పకుండా అరులైన ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీని చేసి ప్రభుత్వ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో లబ్దిదారులతో ఆందోళనలో నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కోమన్న గురువయ్య, కుంచెం శేఖర్, తోటపల్లి బాల నారాయణ, కోదండ చరణ్ రాజు, వింజమూరు పుల్లయ్యలి తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ సమస్యలను పరిష్కరించాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి

సీపీఐ(ఎం), రైతు సంఘం ఆధ్వర్యంలో ఏఓకు వినతి

నవతెలంగాణ-రామన్నపేట



మూడు దశల్లోను రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ కాని రైతుల సాంకేతిక సమస్యను వెంటనే ప్రభుత్వం, అధికారులు పరిష్కరించి, బాధిత రైతుల నుండి దరఖాస్తులను మండల కేంద్రంలో కాకుండా గ్రామాల్లోకి వెళ్లి స్వీకరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. సిపిఐ(ఎం)పార్టీ, రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి ఎజాజ్ అలీ ఖాన్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ఆరు బ్యాంకుల్లో అర్హత గల రైతులు తొమ్మిదివేల మంది ఉండగా కేవలం నాలుగు వేల ఆరు వందల మందికి మాత్రమే ఋణాలు మాఫీ జరిగిందన్నారు. మండల కేంద్రంలో రుణమాఫీకి ఏర్పడిన సాంకేతిక సమస్యలు పరిష్కరించటం కోసం రైతు వేదికల వద్ద నోడల్ అధికారికి దరఖాస్తులు ఇవ్వాలని ప్రకటించడంతో దూర ప్రాంతాల నుండి రైతులు రావడానికి ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. గ్రామాలలోనే దరఖాస్తులు ఏఇవో ద్వారా స్వీకరించాలని, మండల వ్యవసాయ అధికారికే కాకుండా ఎఇఓ లకు కూడా లాగిన్ ఇచ్చి వెంటనే సమస్య పరిష్కరించాలన్నారు. మాఫీ కాని రైతులను గుర్తించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఐ (ఎం) పార్టీ జిల్లా కమిటి సభ్యులు జల్లల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్, బోయిని ఆనంద్, నాయకులు కల్లూరి నగేష్, బల్గూరి అంజయ్య, కందుల హనుమంతు, బావండ్లపల్లి బాలరాజు, ఎండి రషీద్, గొరిగె సోములు, గోగు లింగస్వామి, కొమ్ము అంజయ్య, కాటమయ్య, లతీఫ్, తాడూరి కృష్ణ, పావిరాల మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు, పెన్షనర్లకు నాలుగు డీఏలను ప్రకటించాలి

నూతన ప్రభుత్వం సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరం

టాప్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఉద్యోగులు పెన్షనర్లకు నాలుగు డీఏ లను వెంటనే ప్రకటించాలని టాప్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన టాప్రా జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం యుటిఎఫ్ భవన్ లో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు.దీర్ఘకాలంగా పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, అనేక పోరాటాలు చేసినప్పటికి నూతన ప్రభుత్వం కూడా పట్టించుకోకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలనే అమలు చేయమని కోరారు. ప్రభుత్వం పెన్షనర్లకు నాలుగు డీఏలు బకాయిపడి ఉందని , డి.ఏ ల కోసం ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లు పోరాటాలు చేయాల్సి రావడం బాధాకరమన్నారు. ప్రతి సంవత్సరం జూలై, జనవరి నెలలో ధరల సూచిక అనుకూలంగా డీఏ పెంచాలని కానీ ఆ విధానాన్ని పక్కన పెట్టి ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్లను ఆర్థిక ఇబ్బందులకు ప్రభుత్వం గురి చేస్తుందని ఆరోపించారు.రెండవ పిఆర్సి ని జూలై 2023 నుండి అమలు చేస్తూ 20 శాతం ఫిట్ మెంట్ ఇవ్వాలని అది ఇచ్చే లోపల ఐఆర్ 5 శాతం నుండి 20 శాతం పెంచాలని, నూతన పెన్షన్ విధానం (కాంట్రిబ్యూటరీ పెన్షన్) విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాం సుందర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షనర్లకు మొదటి తేదీన జీతాలు ఇవ్వడం హర్షిస్తున్నామని పెండింగ్లో ఉన్న బకాయిలను త్వరగా చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో ఇటీవల మరణించిన టాప్రా నాయకులు కామ్రేడ్ నల్లబెల్లి బలరాం, గడ్డం వెంకట్ రెడ్డి,ఎద్దు ఉపేంద్రం, ఏ.బలరాం, గార్లకు శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టాప్రా రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు పాదూరి విద్యాసాగర్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, జిల్లా ఉపాధ్యక్షులు యానాల కృష్ణారెడ్డి, వై. సత్తయ్య, జిల్లా కోశాధికారి యం.డి.అబ్దుల్ ఖాదర్, రాష్ట్ర కమిటీ సభ్యులు వనం వాణిశ్రీ, వాడపల్లి రమేష్ , కార్యదర్శులు కౌసల్య సిహెచ్. బిక్షమయ్య, పులి కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు కుంభం సత్తి రెడ్డి, నల్లగొండ డివిజన్ అధ్యక్షులు చిలుక సోమయ్య, కార్యవర్గ సభ్యులు మిర్యాల కేశవులు, పి. సావిత్రి, రబియా బేగం, కె.రాఫెల్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



వైద్యులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్. పుట్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి పట్టణంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంను సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడుతూ సీజనల్ లో వచ్చేటటువంటి సీజనల్ వ్యాధుల పట్ల అప్రపత్తంగా ఉంటూ ప్రతి ఇంటికి వెళ్లి ఫీవర్ సర్వే చేయాలని వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని హాస్పిటల్ కి వచ్చేటటువంటి రోగులకు సమయానికి హాస్పిటల్లో అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి డి ఎం హెచ్ అండ్ ఓ డాక్టర్ కేస రవి, డాక్టర్ ఉషారాణి, మెడికల్ ఆఫీసర్ సుగుణ బాయ్, సిహెచ్ఓ రాణి, సూపర్వైజర్ లక్ష్మయ్య, తదితర వైద్య సిబ్బంది ఉన్నారు.

గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

నవతెలంగాణ-చండూరు

గంజాయి నిర్మూలనకై ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎస్సై వెంకన్న తెలిపారు. బుధవారం స్థానిక మార్కెట్ యార్డులో ఎస్పీ ఆదేశాల మేరకు మిషన్ పరివర్తన్ లో భాగంగా గంజాయి పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి, డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వేయాలన్నారు. మత్తు సకల అనర్థాలకు, అరాచకాలకు, హత్యలకు ప్రేరణ కలిగిస్తాయన్నారు. గంజాయి, డ్రగ్స్ మారుమూల గ్రామాలకు పట్టణాలకు వ్యాప్తి చెందడం అత్యంత ఆందోళన కలిగించే విషయమన్నారు. గంజాయిని తరిమికొట్టేది మన చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డాన్స్ మాస్టర్లు ఐక్యమత్యంగా ఉండాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

డాన్స్ మాస్టర్లు ఐక్యమత్యంగా ఉండి పోరాటాలు చేయాలని తెలంగాణ స్పోర్ట్స్ జిల్లా అధ్యక్షులు పాతన బోయిన శేఖర్ కోరారు. తెలంగాణ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ జిల్లా కమిటీ సమావేశం బుధవారం కళాభారతి ఆడిటోరియం ఆవరణలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్నటువంటి డాన్స్ మాస్టర్ లందరూ ఐక్యమత్తంగా ఉండాలని జిల్లాల వారీగా అసోసియేషన్ ఏర్పాటు చేయడం ద్వారా ఏ జిల్లా వారు,ఆ జిల్లాలోనే తమ డాన్స్ వృత్తిని కొనసాగించాలే తప్ప,వేరే జిల్లాల మాస్టర్లు ఇంకొక జిల్లాకు వెళ్లి డాన్స్ నేర్పడం సమంజసం కాదని వారు అన్నారు.త్వరలో జిల్లా కమిటీ సభ్యులు అందరికీ అసోసియేషన్ ద్వారా ఐడి కార్డులను అందజేస్తామని అసోసియన్ కాదని ఎవరైతే డాన్స్ మాస్టర్లు జిల్లాలో కొనసాగితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒక మాస్టర్ ఒక స్కూల్లో చేస్తున్నప్పుడు వేరే డాన్స్ మాస్టర్ వచ్చి నేను చేస్తాను అనడం తప్పు అని యాజమాన్యం ద్వారా తమ స్కూల్లో ఎవరు పనిచేస్తున్నారు తెలుసుకొని ఆ స్కూల్ మాస్టర్ నీ సంప్రదించిన తర్వాతనే డాన్స్ మాస్టర్లు వెళ్లాలని కోరారు.అసోసియేషన్ ద్వారా సభ్యత్వం లేని వారికి పని చేసే అర్హత లేదని,డాన్స్ వృత్తినే నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న డాన్స్ మాస్టర్ లకు తమ వంతు సహకారం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నలగొండ జిల్లా డాన్స్ మాస్టర్ అలుగుబెల్లి వెంకట్,రాము,పవన్,వీరు, బాబి మాస్టర్,రాహుల్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మెన్‌ను కలిసిన వ్యాపారస్తులు

నవతెలంగాణ-చిట్యాల

పట్టణ కేంద్రంలో ఫ్లైఓవర్ నిర్మాణ పనులు చేపడుతున్న సందర్భంగా పట్టణంలోని వ్యాపారస్తులు బుధవారం స్థానిక మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డిని కలిసి ప్రజలకు, వ్యాపారస్తులకు నష్టం జరగకుండా ఎక్కువగా పియుపీ మార్గాలు వచ్చే విధంగా విస్తరణ పనులు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ నేషనల్ హైవే అథారిటీ వాళ్ళతో మాట్లాడి వ్యాపారస్తులకు నష్టం వాటిల్లకుండా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతానని తెలిపారు. కలిసిన వారిలో శివకోటి యాదగిరి, వాసా రామ్మోహన్ ,గంజి వెంకటేశం, జోర్రీగల వెంకన్న, మేడిశెట్టి ఉమాశంకర్, నరకాంతం భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాల అందజేత

నవ తెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ధాత వశిష్ఠ 360 యూట్యూబ్ ఛానల్ వారు 50 స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలను అందజేశారు.పుస్తకాలను అందించేందుకు కృషి చేసిన రాపోలు శ్రీనివాసులు, వశిష్ఠ 360 వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కోదటి రాములు, స్పెషల్ ఆఫీసర్ ఎర్రబెల్లి శేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

నవతెలంగాణ-చిట్యాల

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్యాలలో యూత్ ఫర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఆరవ తరగతి విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే కరుణాకర్‌రెడ్డి ,తెలుగు పండిట్ శ్రీనివాసు చేతుల మీదుగా బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపడుతున్న యూత్ ఫర్ సేవా సంస్థను అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవి, ఇందిర ,మధుమతి, పద్మజ ,సైదులు, కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ పేదలకు ఉపాధి అవకాశాలు పెంచాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



గ్రామీణ పేదలకు ఉపాధి అవకాశాలు పెంచడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ డిమాండ్ చేశారు. బుధవారం ఆ సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికుల ఉపాధి అవకాశాలపై నల్లగొండ మండలం జి చెన్నారం గ్రామంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయంలో యంత్రాలు వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు పనిరోజులు తగ్గాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాలు ఇతర సౌకర్యాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి గ్రామీణ పేదలకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసర ముందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనాల చట్టాన్ని సవరించి రోజు కూలి ఎనిమిది వందలు ఉండే విధంగా నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు కట్ట అంజయ్య, సభ్యులు శోభారాణి, వెంకటమ్మ, యాదమ్మ , మారెమ్మ , ప్రేమలత, శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరణ

నవతెలంగాణ-పెద్దవూర

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రూ.2లక్షల రుణ మాఫీ కాని రైతులు మండల పరిధిలో ఉన్న వ్యవసాయాధి కారి కార్యాలయం రైతు వేదికలో దరఖాస్తులు తీసుకుంటున్నామని మండల వ్యవసాయాధికారి సందీప్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలం లోని రైతు వేదికలో రుణ మాఫీ వర్తించని రైతులవద్దనుంచి దరఖాస్తులు స్వకరిస్తూ మాట్లాడారు. మండల వ్యవసాయ అధికారులు రైతులకు తమ కార్యాల యాల్లో అందుబాటులో ఉండి రైతుల సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు.మండల కేంద్రం లోని రైతు వేదిక కార్యాలయంలో నిర్వహించిన మండల వ్యవసాయాధికారులు రుణమాఫీ గురించి రైతులనుంచి పూర్తి వివరాలు, పాస్ పుస్తకాలు, ఇతర అగ్రిమెంట్లను తీసుకుని రుణమాఫీకి కావాల్సిన సమాచారం వారికి అందిస్తున్నామని తెలిపారు.ప్రతిరోజూ ఉదయం 10.30 నుంచి సా యంత్రం ఐదుగంటల వరకూ మండల కార్యాలయాల్లో అందుబాటులో ఉంటారని అన్నారు. మండలంలో ఐదు క్లస్టర్ల పరిధిలో ఐదుగురు ఏఈఓలు పెద్దవూర రైతువేదికలో అందుబాటులో వున్నారని తెపారు.

నిర్దిష్ట గడువులో చెరువులను నింపాలి

యాసంగి పంటకు సాగునీరు అందించాలి

రైతు సంఘాల ఐక్యవేదిక డిమాండ్

నవతెలంగాణ-గుండాల



దేవాదుల ఎత్తిపోతలు వెంటనే ప్రారంభించి నవాబుపేట రిజర్వాయర్ ద్వారా గుండాల మండలంలోని చెరువులను నిర్దిష్ట గడువులోపల నింపాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, జిల్లా కార్యదర్శి కొల్లూరి రాజయ్యలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు అధ్యక్షతన రైతు సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండల తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా మాటూరి బాలరాజు గౌడ్ మాట్లాడుతూ దేవాదుల కాల్వల మరమ్మతు పనుల కోసం రూ.650 కోట్ల నిధులు కేటాయించామంటున్న ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన భూసేకరణ,కాలువల నిర్మాణం,తూములకు షట్టర్లు,కంపచెట్ల తొలగింపు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొల్లూరు రాజయ్య మాట్లాడుతూ దశాబ్దాలు గడుస్తున్నా పాలకుల నిర్లక్ష్యానికి తోడు అధికారుల అలసత్వం వల్ల గుండాల మండలం అత్యంత వెనుకబాటు గురవుతుందన్నారు. మండలంలోని 20 గ్రామాలు 83 చెరువుల ద్వారా 32 వేల ఎకరాలు సాగు విస్తీర్ణం కలిగిన మండలాన్ని వెనుకబాటుకు గురి చేస్తున్నారని విమర్శించారు. ప్రధాన కాలువలు కంపచెట్లు, పూడికతో నిండి పోయాయని అన్నారు. మండలానికి రావలసిన గోదావరి జలాల వాటా జల దోపిడికి గురికాకుండా చెరువులు నింపే వరకు రాజకీయాలకతీతంగా రైతుల పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల డిప్యూటీ తహశీల్దారుకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హరిశ్చంద్ర, సీపీఐ మండల కార్యదర్శి రామచంద్రయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ల యాదిరెడ్డి, ఉప్పుల కొమురయ్య, పోతరబోయిన సత్యనారాయణ, పెద్దపడిశాల మాజీ ఉపసర్పంచ్ పోతరబోయిన అంజయ్య, పులి నర్సయ్య, కొర్న యేసోబు, మల్లెబోయిన బాలయ్య కృష్ణహరి, బద్దుల స్వామి, బోయిని బక్కయ్య, భిక్షపతి, వెంకటయ్య, స్వామి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలి

రైతుసంఘం ఆధ్వర్యంలో ఏఓ శైలజకి వినతి

నవతెలంగాణ-భూధాన్ పోచంపల్లి

కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందుకు రైతు రుణమాఫీ అందరికీ చేస్తామని అధికారంలోకి వచ్చాక నియమ నిబంధనల పేరుతోటి అనేకమంది రైతులకు రుణమాఫీ కాకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు రైతులకు రుణమాఫీ కాకపోవడంతో రైతులు నిత్యం బ్యాంకులో చుట్టూ తిరుగుతూ అనేక ఇబ్బందులు పడుతున్నారని ఒకవైపు బ్యాంకు చుట్టూ మరోవైపు వ్యవసాయ అధికారి క కార్యాలయం వైపు తిరగలేక అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల వ్యవసాయ అధికారి శైలజకి తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది వెంటనే ప్రతి గ్రామంలో వ్యవసాయ అధికారి నియమించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకొని ప్రతి రైతుకు నిబంధనలు లేకుండా రుణమాఫీని చేయాలని వారు డిమాండ్ చేశారు ప్రతి రైతుకు రుణమాఫీ చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించి కెసిఆర్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తుందని వారు హెచ్చరించారు వీరితోపాటు మంచాల మధు రైతులు అంజిరెడ్డి మోహన్ రెడ్డి లక్ష్మారెడ్డి బాలెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

22న సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం

నవతెలంగాణ -చిట్యాల

చిట్యాల మండల కేంద్రంలో 22వ తేదీ గురువారం నాడు అఖల పక్ష సమావేశం ఏర్పాటు చేసినట్లు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను బుధవారంఒక సంయుక్త ప్రకటన లో తెలిపారు.స్థానిక ముప్ప మల్లారెడ్డి పంక్షన్ హాల్ యందు ఉదయం పది గంటలకు ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో జాతీయ రహదారిపై బ్రిడ్జి నిర్మాణం విషయంలో చర్చ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇట్టి నిర్మాణం పనుల విషయంలో తగిన సలహాలు, సూచనలు ఇవ్వడానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, వ్యాపార, వాణిజ్య సంస్థల యాజమాన్యాలు, ప్రజా సంఘాల నాయకులు,పట్టణ ప్రముఖులు అందరూ సకాలంలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరనైనది.

బదిలీపై వెళ్లడం సహజం : ప్రిన్సిపాల్

నవతెలంగాణ -దేవరకొండ



ఉద్యోగులు బదిలీపై వెళ్లడం సహజమని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లయ్య అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ బాలుర కాలేజీలో బదిలీపై వెళుతున్న సీనియర్ అసిస్టెంట్ శాంతికుమార్, రికార్డు అసిస్టెంట్ యాదమ్మలను ఉద్యోగులు ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాలు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు బదిలీపై వెళ్ళడము తప్పదని అయన చెప్పారు. కళా శాలలో విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందడం సంతోషకరమన్నారు. బదిలీపై దేవరకొండ కళాశాలకు కూ వచ్చిన దీపకకూ ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమములో అధ్యాపకులు సాయిలు, వెంకటేశ్వర్లు, రాజు, శ్రీను, శ్రీదేవి, నవత, అమీనపర్వీన్, జయప్రకాశనారాయణ, నాసరహుస్సేన్, మహేందర్, పార్థసార్థి, నర్సింహా, సైదులు, సిబ్బంది సత్తయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా భారత్ బంద్

- నల్గొండ జిల్లా కేంద్రంలో మూతపడ్డ పాఠశాలలు, కళాశాలలు
- స్వచ్ఛందంగా మూసివేసిన పెట్రోల్ బంకులు, వైన్ షాపులు, వ్యాపార సంస్థలు
- ఎస్సీ వర్గీకరణ తీర్పును వెనక్కి తీసుకోవాలని నాయకుల డిమాండ్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ, ఎస్సీ వర్గీకరణ తీర్పును వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన భారత్ బంద్ నల్లగొండ జిల్లా కేంద్రంలో ప్రశాంతంగా ముగిసింది. గత వారం రోజులుగా బంధుకు సంబంధించిన ప్రచారాన్ని చేయడంతో ముందస్తుగానే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు మూసివేశారు. అంతేకాకుండా జిల్లా కేంద్రంలో ఉన్న మద్యం షాపులు, పెట్రోల్ బంకులు, వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. తెల్లవారుజామున 4 గంటలకే నల్లగొండ ఆర్టిసి డిపో వద్దకు చేరుకున్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు 8గంటల వరకు డిపో నుండి బస్సులను దాటనివ్వలేదు. ఈ క్రమంలో పోలీసులు నాయకులు అక్కడి నుండి పంపించేసే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా నాయకులు పట్టణ వ్యాప్తంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రద్దు చేస్తూ మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కుట్ర చేస్తుందని మండిపడ్డారు. మను ధర్మ శాస్త్రాన్ని భారత రాజ్యాంగంగా కొనసాగించడానికి ఎస్సీ, ఎస్టీ, బీసీల మధ్య వర్గీకరణ పేరుతో గొడవలు పెట్టి విడదీయాలని చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటులో చేయని వర్గీకరణ సుప్రీంకోర్టు ద్వారా చేయించి కేంద్ర ప్రభుత్వం చేతులు దులుపుకుందని విమర్శించారు. . ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు అద్దంకి రవీందర్, చింతపల్లి బాలకృష్ణ, సంద యాదగిరి, విగ్నేష్, గండమల్ల శ్రీను, అన్నిమల్ల చంద్రశేఖర్, బీఎస్పీ పార్టీ జిల్లా ఇన్చార్జి పంబాల అనిల్ కుమార్, జిల్లా అధ్యక్షుడు ఏకుల రాజారావు, జిల్లా మహిళా కన్వీనర్ కొండ లలిత, అద్దంకి రామకోటి, యాదగిరి, అన్ని మల్ల లింగస్వామి, సత్యనారాయణ, సైదులు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకిస్తూ మాల మహానాడు తలపెట్టిన భారత్ బంద్ బుధవారం విజయవంతమైంది పట్టణంలో విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూసివేశారు వ్యాపార దుకాణాలు బ్యాంకులు మూతపడ్డాయి 12 గంటల తర్వాత యథావిధిగా దుకాణాలు తెరుచుకున్నాయి. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను దేశ ప్రజలు వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొప్పన నగేష్, మాల మహానాడు రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ నాగటి జోసెఫ్, మాల మన రాష్ట్ర కమిటీ సభ్యులు చిన్నప్ప ,విద్యార్థి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, వీరు.గిరి, వాస ఎంకన్న, చింతమల్ల దివ్య. తాళ్లపల్లి నాగయ్య, మరి జోజి, వాస చైతన్య, వాస శోభ, కోడి రెక్క మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

చండూరు :ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పోరాట సమితి చండూరు మండలంలో భారత్ బంద్ విజయవంతంగా కొనసాగింది. ఈ మేరకు చండూరులోని మాల మానాడు నాయకులు ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రవేట్ విద్యాసంస్థలు, బ్యాంకులు, గవర్నమెంట్ ఆఫీసులు, వ్యాపారస్తులు కూడా బంద్ పిలుపునిచ్చారు. అనంతరం సెంటర్లో ధర్నాకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు కాశమల్ల అనిల్కుమార్ ఈ కార్యక్రమంలో చండూరు మండల అధ్యక్షులు మేడిపల్లి లక్ష్మణ్,అద్దంకి కిరణ్ దాసరి వెంకటేశం,సరిపల్లి రమేష్, తీగల వెంకన్న, గుండమళ్ళ నరసింహులు, తీగల కేశవులు, కాశమల్ల కరుణాకర్, కస్తాల మాజీ ఎంపీటీసీ గుండమల వెంకటేశం, లేదన్న యాదగిరి, పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

నవ తెలంగాణ -ఆత్మకూరు ఎస్

మండల కేంద్రంలో పూర్వ విద్యార్థుల భవనములో పూర్వ విద్యార్థుల సేవాసమితి ట్రస్ట్ సన్ లా హెల్త్ మరియు జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో శంకర కంటి ఆస్పత్రి హైదరాబాద్ వారిచే బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. మండలం లోని వివిధ గ్రామాలనుండి 170 మంది ఇంటి పరీక్షలు చేయించుకున్నారు . అందులో 70 మంది కంటి శాస్త్ర చికిత్సకు ఎంపికయ్యారు . వారిని హైదరాబాదులో శంకర్ కంటి ఆసుపత్రికి వాళ్ల సొంత వాహనంలో తీసుకెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సేవా సమితి ట్రస్ట్ అధ్యక్షులు . సైదులు, బత్తుల దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు తంగేళ్ల వీరారెడ్డి ,మహంకాళి కృష్ణమూర్తి ,పుప్పాల మల్లయ్య, పోరెండ్ల సత్తయ్య, కోశాధికారి నగిరే పర్వతాలు, పోతరాజు గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరుపై దృష్టి సారించాలి

మండల ప్రత్యేక అధికారి కె. జగదీశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల

గ్రామాల్లో పారిశుద్ధ్యం, రక్షిత తాగునీటి సరఫరాపై గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి కె. జగదీశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వారం సమీక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామస్థాయిలో పారిశుద్ధ్యం, పరిశుభ్రత, రక్షిత తాగునీరు, వనమహోత్సవం, మొక్కలు నాటడం, రెవిన్యూ, ఎల్ఆర్ఎస్, ఉపాధి హామీ పనుల పర్యవేక్షణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాల%శీ% కారణంగా వ్యర్థ పదార్థాలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు కాలువల్లో మురుగునీరు నిలిచిపోకుండా చూడాలని ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా గ్రామాల్లో మొక్కలు నాటాలని ఉపాధి హామీ సిబ్బంది, కార్యదర్శులకు సూచించారు. రెవిన్యూ, ఎల్ఆర్ఎస్ పై రెవిన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్, ఎంపీఓ దయాకర్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ మౌనిక, ఏపీవో నాగయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

సోమ వెంకటేశ్వర్లుకు అండగా నిలిచిన మీలా వంశి

నవతెలంగాణ-సూర్యాపేట

రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి స్థానిక ఎంజి రోడ్లో గల సంపత్కుమార్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నిరుపేద ఆర్యవైశ్యులు సోమ వెంకటేశ్వర్లుకు ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మీలా వంశి ఆధ్వర్యంలో దాతల సహకారంతో విరాళాలు సేకరించి 50,000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. సమోసాలు, పండ్లు అమ్ముతూ జీవనం సాగిస్తున్న సోమ వెంకటేశ్వర్లు తీవ్రంగా గాయపడిన సంఘటనలో నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన ఆర్యవైశ్య ప్రముఖులకు ధన్యవాదములు తెలిపారు. హాస్పిటల్ లో సోమ వెంకటేశ్వర్లు అడ్మిట్ కాగా డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో మోకాలి కింద సర్జరీ చేశారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సోమ వెంకటేశ్వర్లుకు ఆర్థిక సహాయం చేయవలసిందిగా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు మీలా వంశిని కోరగా, ఆర్యవైశ్యుల నుండి 50,000/- విరాళాలు సేకరించి బుధవారం నాడు సాయంత్రం సంపత్ కుమార్ హాస్పిటల్ కు వెళ్లి సోమ వెంకటేశ్వర్లు కు అందజేశారు. ఈ సందర్భంగా మీలా వంశి మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన సోమ వెంకటేశ్వర్లు కు ఆపరేషన్ జరిగిన విషయం చెప్పగానే స్పందించి ఆర్థిక సహాయం అందించిన ఆర్యవైశ్య ప్రముఖులకు ధన్యవాదములు తెలిపారు. వారి కుటుంబానికి దాతల సహకారంతో బియ్యం కూడ అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ శ్రీనివాస్, వాసవి క్లబ్ క్యాబినెట్ ట్రెజరర్ కలకోట లక్ష్మయ్య, బెజగం ఫణికుమార్, బజ్జూరి శ్రీనివాస్, జూలకంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్ల లో సీట్ల సంఖ్య పెంచాలి

- బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

రాష్ట్రంలో పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ సంఘ హాస్టళ్ల సంఖ్య పెంచాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.బుధవారం సూర్యాపేట లోని సీపీఐ కార్యాలయం ధర్మ బిక్షం భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది పేద విద్యార్థులు ప్రైవేటు హాస్టల్స్ లో ఉండి చదువుకుంటున్నారని, ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని సంక్షేమ హాస్టళ్ల సంఖ్య పెంచి పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు చెల్లించాలని, అన్ని హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో 10 కాలేజీ హాస్టల్స్, అన్ని జిల్లాల్లో 5 కాలేజీ హాస్టల్ లో మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి అదనపు సెక్షన్లు కేటాయించి సీట్లు ఇవ్వాలని పెండింగ్ ఫీజు బకాయిలు చెల్లించి విద్యార్థులకు ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు.ఆయన వెంట విద్యార్థి సంఘం నేతలుకొమ్మరాజు వెంకట్, కత్తి సైదులు, డి.నిఖిల్ చక్రవర్తి, జయంత్,, వై శివ, ఆర్ నరేందర్, బి సంతోష్, బి అశోక్, ఆకిరా నందన్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి క్రపాకర్

నవ తెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రం లోని విద్యానగర్ లో గల 45 వ వార్డులో నివాసం వుంటున్న పిల్లలమర్రి రేణుక శ్రీనివాస్ ల కుమారుడు అవినాష్ హైదరాబాద్ నాగోల్ లోని శ్రేయాస్ ఇంజనీరింగ్ కాలేజ్ నందు బిటెక్ మొదటి సంవత్సరం చదవడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు.ఈ క్రమంలో వారు బుధవారం స్థానిక జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి క్రపాకర్ ను కలిసి తమ కుమారుడు అవినాష్ ఉన్నత విద్య కోసం ఆర్థిక సహాయం అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. వార్డులో ప్రజలకు ఎల్లవేళలా అండగా వుంటూ తన వంతు సహాయం చేస్తున్న గండూరి క్రపాకర్ తనవంతు సహాయంగా 10,000/- లను విద్యార్థి తల్లిదండ్రులు పిల్లలమర్రి రేణుక శ్రీనివాస్ దంపతులకు అందజేశారు. వార్డులో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో వుంటూ అవసరమున్న వారికి సహాయం అందించే మంచి మనసున్న వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ దంపతులకు వార్డు ప్రముఖులు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

వీవైఎల్ రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులు

నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 22 23 తేదీలలో మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రంలో పి వై ఎస్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీవీ చారి తెలిపారు. బుధవారం స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో శిక్షణ తరగతుల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 40 కోట్ల మంది నిరుద్యోగులు, ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు ప్రధాని మోడీ ఎన్నికల్లో ఇచ్చిన రెండు కోట్ల ఉద్యోగాల కల్పన నీటి బుడదలాగనే మారిందన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేయకుండా కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను దారా దత్తం చేయడానికి విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ కేలండర్ విషయంలో స్పష్టత ఇవ్వాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీలన్నింటికీ ఉద్యోగం నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో, రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు, సామాజిక, ఉద్యమ, హార్దిక,అసమానతలపై శిక్షణా తరగతులలో చర్చ ఉంటుందన్నారు. యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ నాయకులు నర్సింహా, నగేష్, క్రాంతి, శంకర్, సురేష్, భరత్ పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్సీలకు ఒకే చోట కార్యాలయాలను ప్రభుత్వమే కట్టించాలి

- సమావేశంలో మాట్లాడుతున్న వేనేపల్లి పాండురంగారావు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఎంపీ, ఎమ్మెల్సీలకు శాసనసభ నియోజకవర్గాల్లో ఒకే చోట కార్యాలయాలను ప్రభుత్వమే కట్టించాలని మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఇప్పుడు మళ్ళీ కాంగ్రెస్ పార్టీలు అధికారం లోకి రాగానే ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు ఎక్కడ ప్రభుత్వ భూములు ఉన్నా దౌర్జన్యంగా ఆక్రమించుకొని దర్జాగా కబ్జాలు చేశారన్నారు. పదవులను అడ్డం పెట్టుకొని దురాగతాలకు పాల్పడ్డారని అన్నారు. పదవులు దిగిపోయిన తరువాత కార్యాలయాల ఖాళీ చేయడం లేదని, పోరాటాల ఫలితంగా ఎమ్మెల్యేలకు శాశ్వత భవనాలు కట్టించిన తరువాత ఇబ్బందులు తొలగిపోయాయన్నారు. ఎంపీ, ఎమ్మెల్సీలకు కూడా ప్రభుత్వం శాశ్వత కార్యాలయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో లొడంగి సైదులు, మట్టపల్లి వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు కార్డుల పంపిణీ

నవతెలంగాణ -దేవరకొండ

మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం గుర్తింపు కార్డులను బుధవారం ఎమ్మెల్యే బాలు నాయక్ పంపిణీ చేశారు.మత్స్య పారిశ్రామిక కార్మికుల సమస్యలను ఎమ్మెల్యే కు విన్నవించగా సానుకూలంగా స్పందించి,వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానాని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మత్స్య కార్మిక సంఘం సభ్యులులక్ష్మమ్మ,పద్మ,మంగమ్మ,వెంకటయ్య కొండయ్య పాల్గొన్నారు.

అజ్మతుల మృతి పాత్రికేయ రంగానికి లోటు

నవతెలంగాణ -దేవరకొండ

దేవరకొండ పట్టణానికి చెందిన విలేఖరి సయ్యద్ అజ్మతుల మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం దేవరకొండ పట్టణంలో అజ్మతుల మృత దేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యుల ను వారు పరామర్శించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు కిన్నెర హరికృష్ణ, యున్యస్, బొడ్డు గోపాల్ గౌడ్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ,బాబా,సత్తార్ నజీర్, చంద్రమౌళి, పగిడిమర్రి సతీష్ విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల ఎస్సై గా వీరన్న బాధ్యతలు స్వీకరణ

నవ తెలంగాణ-మద్దిరాల

మద్దిరాల ఎస్సైగా మెతుకు వీరన్న బుదవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలకు కృషి చేస్తానని అన్నారు.ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే ఎంతటి వారైనా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నూతన ఎస్సై కి స్థానిక సిబ్బంది ఘనంగా స్వాగతించారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని బసవలింగేశ్వర కాలనీలోగత కొద్ది కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ హాస్పిటల్ వైద్య ఖర్చులకు లేక దిక్కు తోచని పరిస్థితిలో ఉన్న కర్నాటి నర్సింహస్వామి కుటుంబానికి పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, టిఆర్ యువసేన అధ్వర్యంలో ఆర్థిక అందజేశారు. వారి వెంట టై అండ్ డై ఉపాధ్యక్షులు కుడికాల రామనర్సింహ, ఏకే ఎల్ బిఅధ్యక్షులు గుండు శ్రీరాములు, గుండు ఉప్పలయ్య, అంకం పాండు, బోగ నర్సింహ, వలందాస్ ప్రవీణ్ ఉన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కలకత్తాలో డాక్టర్ పై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనను నిరసిస్తూ బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని కృష్ణా కాలనీ వాసులు కొవ్వొత్తులు ప్రదర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నంద్యాల కృపాకర్ రెడ్డి మాట్లాడుతూ విధుల్లో ఉన్న డాక్టర్ పై పైశాషిక ఘటన అమానవీయమన్నారు. ఘటనజరిగి పదిరోజులు దాటినా దోషులను కాపాడేలా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి సరికాదు అన్నారు. ఈ ఉదంతంపై రాజకీయ పార్టీలు, మహిళా సంఘాలు, పోలీసు వ్యవస్థలు స్పందించక పోవడం దురదృష్టకరమని తక్షణమే సీఎం మమతా రాజీనామా చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బంటు. శేషు, వాస్తు మల్లారెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, హైమవతి, మాధవి, డాక్టర్స్ శివకుమార్, రమణారెడ్డి, జవహర్, తదితరులు పాల్గొన్నారు.

యువత స్వశక్తితో ఎదగాలి

- మాజీమంత్రి దామోదర్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

యువత స్వశక్తితో ఎదగాలని మాజీ మంత్రి టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు రా%శీ%రెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కుడ కుడ రోడ్లో ఏర్పాటు చేసిన వైఎస్ ఇంజనీరింగ్ వర్క్స్ షాపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుతం మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా యువత అవకాశాలను అందిపుచ్చుకొని తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలే కావాలంటూ ఎదురు చూడకుండా తనలో ఉన్న నైపుణ్యాన్ని వెలుగుతీస్తూ నచ్చిన రంగాల్లో యువత ముందడుగు వేయడం అభినందనీయం అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రం వ్యాపార కూడలిగా మార్పు చెందుతుందని అనేక అవకాశాలు జిల్లా కేంద్రంలో లభిస్తున్నాయని తెలిపారు. ఇంజనీరింగ్ వర్క్స్ లో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ వినియోగదారుల మనల్ని పొందాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేనారెడ్డి, కౌన్సిలర్ వేములకొండ పద్మ , వైఎస్ ఇంజనీరింగ్ వర్క్స్ నిర్వాహకులు హరీష్ ,నాయకులు తన్వీర్, నాగరాజు, నగేష్ పాల్గొన్నారు

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలన

- చివ్వెంలో పరిశీలించిన అదనపు కలెక్టర్ లత



నవతెలంగాణ-చివ్వెంల

ఎల్ఆర్ఎస్కు దరఖాస్తు చేసుకున్న వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానికసంస్థలు) లత పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆమె అధికారులతో కలిసి ఆకస్మికంగా పర్యటించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్లాట్ యజమానులు ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. వాటిని క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పై అధికారులకు పంపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్, ఎంపీఓ దయాకర్, ఇరిగేషన్ ఏఈ రవి కిరణ్, ఆర్ఐలు శ్రావణి, శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి విక్రం పాల్గొన్నారు.

వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు బాధాకరం

- రాష్ట్ర కో కన్వీనర్ తలమల్ల హసేన్



నవ తెలంగాణ-సూర్యాపేట

ఎస్సీ ,ఎస్టీ వర్గీకరణ విషయంలో రాష్ట్రాలకు అధికారాన్ని ఇస్తూ సుప్రీంకోర్టు జడ్జిలు ఇచ్చిన తీర్పు బాధాకరమని ఎస్సీ ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో కన్వీనర్ తలమల్ల హసేన్ అన్నారు. బుధవారం నిర్వహించిన భారత్ బందులో భాగంగా పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు.సుప్రీంకోర్టు న్యాయమూర్తులు రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 తీసుకోకుండా కేవలం ఆర్టికల్ 16 తీసుకొని తీర్పు ఇవ్వడం దళిత గిరిజనులను విడదీయడమే అన్నారు. దేశంలో ఎస్సీ 59, ఎస్టీ 54 కులాల జనాభా జాబితాను తయారుచేసి ఏ కులం అభివృద్ధి చెందిందో సర్వే చేసి శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. వెనుకబడిన కులాలకు తగిన నిధులు కేటాయించాలి తప్ప వర్గీకరణతో ఎలాంటి అభివృద్ధి సాధ్యం కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ ఏడిండ్ల అశోక్, కో కన్వీనర్లు అశోధ రవి, దాసరి దేవయ్య, కట్ల మురళి, కట్ట సైదులు, బోల్లెద్దు వినయ్, బోయిల్ల అఖిల్, జానకి రాములు, పంగరెక్క సంజయ్, బొప్పని అనిల్, గాజుల నర్సయ్య, బొల్లద్దు గోపయ్య, వీర్జాలా వేణు బలరాం, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎస్సీ వ్యతిరేక వర్గీకరణ పోరాట కమిటీ సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకంగా దేశంలోని అన్ని దళిత సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు జరిగిన సంపూర్ణ భారత్ బంద్ ను విజయవంతమైందని మున్సిపాలిటీ అధ్యక్షులు గంట లక్ష్మణ్ బుధవారం తెలంగాణ చౌరస్తా దగ్గర అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రంఅందజేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు గంట సందీప్, కార్యవర్గ సభ్యులు గంట సంపత్, గంట ఉదయ్, తిరుమలగిరి మండల మాల మహానాడు నాయకులు కాటమల్ల మాణిక్యరావు, మద్దెల ప్రభుదాస్, గంట యాకోబు, సోమన్నసాల్మన్, దావీదు,సుధాకర్,రవి,నరేందర్, పిల్లి సందీప్,గాజుల అరుణ్, బందెల సోని,చింతపల్లి శేఖర్, భాష మల్ల భాస్కర్, పెరుమల్ల యాకుబు , పెరుమాళ్ళ నవీన్, మద్దెల మల్లేష్, దీపు పాల్గొన్నారు.

'సీజనల్ వ్యాధుల పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలి'

నవతెలంగాణ-తుంగతుర్తి

పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశు వైద్యాధికారి శ్రీనివాసరావు అన్నారు,. బుధవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని పశు వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్యశాలలోని రికార్డ్సు, మెడిసిన్స్ ను పరిశీలించి మాట్లాడారు. సెప్టెంబరు మొదటి వారం నుంచి డిసెంబర్ చివరి వరకు పశువుల గణన కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు.జీవాలకు సంబంధించిన అన్ని రకాల మందులు వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పశువుల పచ్చి మేత కోసం సబ్సిడీపై జొన్నలు అందజేయున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ రవి ప్రసాద్, సిబ్బంది మహేష్, శ్రీనివాస్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్చార్జ్ తహసీల్దార్గా సూరయ్య

నవతెలంగాణ-కోదాడరూరల్

ఇన్చార్జ్ తహసీల్దార్గా సోమపంగు సూరయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు భూ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకుని రావాలి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఇన్చార్జి తాసిల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సోమభంగం సూరయ్యను రెవెన్యూ అధికారులు సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం

నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించడానికి ఎమ్మార్పీఎస్ స్వాగతిస్తుందని ఆ సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా ఇన్చార్జి పడి దల రవికుమార్ మాదిగ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద ఆయన మాట్లాడారు.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేశామని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఉన్న మున్సిపాలిటీలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ పారిశుద్ధ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి మాదిగ కులస్తుల తరఫున ధన్యవాదాలు తెలుపుతామని అన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరికంటి అంబేద్కర్ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కానుక జానయ్య మాదిగ ,నాగరాజు ,వినోద్ ,ఉపేందర్, సైదులు, పలువురు పాల్గొన్నారు.